Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 219 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, ఆదివారం 08-09-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా “సత్యమేవ జయతే” తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

## ఘనంగా ముగిసిన

# మహా నిమజ్జనం





హైదరాబాద్ నగరానికే తలమానికమైన ఖైరతాబాద్ మహాగణపతి గంగమ్మ ఒడికి చేరాడు. లక్షలాది మంది భక్తులు 'గణపతి బప్పా మోరియా' అంటూ చేసిన జయజయధ్వానాల నడుమ హుస్సేన్ సాగర్‌లో విగ్రహ నిమజ్జనం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంతో నవరాత్రుల పాటు అశేష భక్తజన పూజలందుకున్న గణనాథుడి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి.

2



## రూ.2.32 కోట్లు పలికిన గణనాథుని లడ్డు

నగర శివార్లలోని రిచ్‌మండ్ విల్లాలో గణనాథుడి లడ్డుకు రికార్డు ధర పలికింది. విల్లా సభ్యులు ఏకంగా రూ. 2.32 కోట్లకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ గేటెడ్ కమ్యూనిటీలో లడ్డు ధర గతేడాది కన్నా భారీగా పలకడం గమనార్హం. గండిపేట్ మండల పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని రిచ్‌మండ్ విల్లాస్ లో ప్రతి యేడాదిలాగే ఈ ఏడాది సైతం గణనాధుని లడ్డు వేలంపాట అందరి దృష్టిని ఆకర్షించింది. గత ఏడాది ఇక్కడ గణపతి లడ్డు వేలంపాటలో రూ. 1.87 కోట్లు పలికిన విషయం తెలిసిందే. ఈసారి 10 కేజీల గణపతి లడ్డు వేలం పాటలో అత్యధికంగా రూ. 2.32 కోట్లు పలికి చరిత్ర సృష్టించింది. వేలం పాటలో కమ్యూనిటీ సభ్యులు ఈ లడ్డును దక్కించుకోవడం మరో విశేషం. వేలం పాట ద్వారా వచ్చే ఈ డబ్బుతో రిచ్‌మండ్ విల్లా ద్వారా ఏర్పాటుచేసిన ట్రస్టు తరపున ప్రతియేటా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని నిర్వాహకులు తెలిపారు. అనాథ పిల్లలకు, వృద్ధులకు చేయూత నిస్తున్నామని తెలిపారు. విల్లా సభ్యులందరీ సహకారంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

## ఈకెవైసి తప్పనిసరి



2




## రూ.12000 కోట్ల డ్రగ్స్ దందా

## బస్తర్‌లో నక్సల్ అగ్రనేతల కోసం వేట



2

## నాపై ఆరోపణలు వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నా



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర సాధనలో నా ని బద్ధత అందరికీ తెలుసు అని, ఉ ద్యమం నుంచి 25 ఏళ్లుగా తన ప్రస్థానం తెరిచిన పుస్తకమని మా జీ మం త్రి, బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఏ హరీష్‌పేర్కొన్నారు. ఇటీవల తనపైనా, పార్టీపైనా కొందరు ఆరోపణలు చేశారని, అయితే అవి ఎం దుకు చేశారో, ఎవరి లబ్ధికోసం చేశారో వారి విజ్ఞతకే వదిలి వేస్తున్నానని పేర్కొన్నారు. లండన్ ప ర్యటన ముగించుకుని శనివారం ఉదయం హరీష్‌రావు హైదరాబాద్‌కు చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల ఎంఎల్‌సి కవిత తనపై చేసిన వ్యాఖ్యలపై హరీష్‌రావు స్పందించారు. కెసిఆర్ గత పదేళ్లుగా నిర్మించిన ఒక్కో వ్యవస్థను

## బాలాపూర్ లడ్డు @35లక్షలు



2

## ట్రంప్ నోట.. రోజుకో మాట



వాషింగ్టన్ : భారీ సుంకాల విధింపు నేపథ్యంలో భారత్ అమెరికా సంబంధాలు దెబ్బతిన్న సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మోడీ గొప్ప ప్రధాని అ ని ప్రశంసించారు. భారత్, రష్యాలకు దూరమయ్యాం అంటూ ట్రూత్ సోషల్ లో ట్రంప్ పోస్టు పెట్టిన విషయం తెలిసిందే. దీనిపై మీడియా ప్రశ్నించగా, ఆయన స్పందించారు. రష్యా నుంచి భారత్ పెద్ద మొ త్తంలో చమురు కొనుగోలు చేస్తోందని పేర్కొన్నారు. అది తనను చా లా నిరాశకు గురి చేసిందన్నారు. అక్కడి చమురు కొనుగోలు చేయొద్దని భారత్‌కు చెప్పానన్నారు. వెనక్కి తగ్గక పోవడంతో భారత దిగుమతులపై పెద్ద మొత్తంలో టారిఫ్‌లు కూడా విధించానన్నారు. తాను విధించిన 50 శాతం సుంకాలు చాలా ఎక్కువని అంగీకరించారు. భారత ప్రధాని నరేంద్రమోడీతో తనకున్న వ్యక్తిగత సంబంధాల గురించి కూడా ట్రంప్ ప్రస్తావించారు. భారత్‌తో సంబంధాల పునరుద్ధరణకు సిద్ధంగా ఉన్నారా ? అని విలేకరి

# ఘనంగా ముగిసిన మహా నిమజ్జనం

శనివారం ఉదయం 7 గంటలకు ఖైరతాబాద్ నుంచి కదిలిన గణనాథుడి శోభాయాత్ర, మధ్యాహ్నం 12 గంటల సమయానికి ట్యాంక్‌బండ్‌కు చేరుకుంది. ఈ యాత్ర కోసం విజయవాడ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన భారీ వాహనాన్ని వినియోగించారు. దారి పొడవునా చిన్నాపెద్దా తేడా లేకుండా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి నీరాజనాలు పలికారు. మహాగణపతిని కడసారి చూసేందుకు జనం పోటెత్తడంతో ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్ పరిసరాలు పూర్తిగా కిక్కిరిసిపోయాయి.

అనంతరం ఎన్టీఆర్ మార్గ్‌లోని నాలుగో నంబర్ క్రేన్ వద్దకు విగ్రహాన్ని చేర్చారు. అక్కడ ఖైరతాబాద్ ఉత్సవ సమితి సభ్యులు స్వామివారికి తుది పూజలు నిర్వహించారు. పూజల అనంతరం, భారీ క్రేన్ సాయంతో లంబోదరుణ్ణి నెమ్మదిగా హుస్సేన్ సాగర్‌లోకి నిమజ్జనం చేశారు. దీంతో ఖైరతాబాద్ గణేశుడి నిమజ్జన పర్వం ప్రశాంతంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో వినాయక విగ్రహాల నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతోంది. నేటి సాయంత్రం వరకు నగర వ్యాప్తంగా మొత్తం 2,32,520 గణపతి విగ్రహాల నిమజ్జనం పూర్తయినట్లు అధికారులు వెల్లడించారు.వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నిమజ్జన కేంద్రాల వద్ద భక్తులు గణనాథులకు భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలుకుతున్నారు. ఈ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, భక్తులకు అసౌకర్యం కలగకుండా జీహెచ్ఎంసీ యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టింది. అన్ని నిమజ్జన పాయింట్ల వద్ద విగ్రహాలను సురక్షితంగా గంగమ్మ ఒడికి చేర్చేందుకు ఏర్పాట్లను అధికారులు పర్యవేక్షిస్తున్నారు.జోన్ల వారీగా చూస్తే ఎల్బీనగర్ ప్రాంతంలో 34,287, చార్మినార్ (18,791), ఖైరతాబాద్ (50,203), శేరిలింగంపల్లి (38,136), కూకట్‌పల్లి (58,847), సికింద్రాబాద్ (32,256) విగ్రహాలు నిమజ్జనం చేశారు. నగరంలో మొత్తం 2,32,520 విగ్రహాలు నిమజ్జనం చేయగా, అందులో 3 అడుగుల కంటే తక్కువగా ఉన్నవి 84,993... 3 అడుగుల కంటే ఎక్కువగా ఉన్నవి 1,47,527 ఉన్నాయి.ప్రఖ్యాత ఖైరతాబాద్ గణేశుడి నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని, అయితే వినాయక నిమజ్జనాలు రేపటి వరకు కొనసాగనున్నాయని తెలంగాణ డీజీపీ జితేందర్ తెలిపారు. భాగ్యనగరంలో వినాయక నిమజ్జనాలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని ఆయన మీడియాతో మాట్లాడుతూ పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ ప్రక్రియ కొనసాగుతోందని ఆయన అన్నారు. నగరంలో మూడు కమిషనరేట్ల పరిధిలో ప్రత్యేక బలగాలు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాలాపూర్ గణపతి శోభాయాత్ర ప్రారంభమైందని, నాలుగు గంటల లోపు నిమజ్జనం పూర్తవుతుందని వెల్లడించారు.

నిమజ్జనాలు రేపటి వరకు కొనసాగుతాయని తెలిపారు. బంజారాహిల్స్‌లోని ఐసీసీ కంట్రోల్ రూమ్ నుంచి వినాయక నిమజ్జనాలు ప్రశాంతంగా జరిగేలా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఈసారి ఎస్డీఆర్ఎఫ్ కూడా నిమజ్జన విధుల్లో పాల్గొన్నదని తెలిపారు.

# ఈకెవైసి తప్పనిసరి

హైదరాబాద్ : కొత్తగా రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులు ఈకేవైసీ చేయించుకోని పక్షంలో స రకులు పొందే అవకాశం లేదు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను జారీ చేసిన సంగతి తెలిసిందే. కా ర్డులు పొందిన వారు ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తిచేసుకోవాలని అధికారులు చెబుతున్నారు. కొత్త రేషన్ కార్డులో పేర్లు ఉన్న కుటుంబ సభ్యులందరు సమీపంలోని రేషన్ దుకాణానికి వెళ్లి ఈ-పాస్ యంత్రంలో బయోమెట్రిక్ వేలిముద్రలను (ఫింగర్ ప్రింట్లను) అప్‌డేట్ చేయించుకోవాలని అ ధికారులు సూచిస్తున్నారు. ప్రతి ఒక్కరూ ఈ-కేవైసీ న మోదు చేయించుకోవాలని గత రెండేళ్ల నుంచి సర్కారు పలుమార్లు పేర్కొన్న విషయం ప్రకటించినా గడువు పెం చుకుంటూ వెళుతోంది. రేషన్ కేంద్రాల్లో చాలా మందికి ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తికావడం లేదు. దీనికి రేషన్ కార్డుదారులు ఆధార్ నవీకరణ(అప్డేట్) చేసుకోకపోవడమేకా రణమని డీలర్లు చెబుతున్నారు. దీంతో ప్రజలు ఆధార్ కేం ద్రాలకు అప్డేట్ కోసం పరుగులు తీస్తున్నారు. అయితే ఆ ధార్ కేంద్రాలు తగినన్ని లేకపోవడం వల్ల ఉన్న కొద్దిపాటి కేంద్రాల వద్ద జనాలు బారులు తీరుతున్నారు. చాలా మంది ఒకటి కన్నా ఎక్కువ సార్లు ఇటు రేషన్ కేంద్రాల చుట్టూ అటు ఆధార్ కేంద్రాల చుట్టూ అప్‌డేట్ కోసం తి రుగుతున్నారు. పదేళ్లుగా అర్హులైన చాలామందికి కార్డులు అనేవి అందలేదు. కుటుంబ సభ్యులు పెరిగినా, వారి పేర్లు అనుసంధానం మాత్రం కాలేదు. పెళ్లిళ్లు అయి అత్తగారింటికి వచ్చినా పేరు మాత్రం నమోదు కాలేదు. ఇలాంటి సమస్యలు దాదాపుగా ఇప్పుడు తొలగిపోయాయి. ఇప్పుడు వారందరికీ బియ్యం పంపిణీ చేస్తుండటంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది మొదటి నుంచి దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికీ కొత్త కార్డులను విడతల వారీగా ఇస్తూ వస్తోంది. దీంతో పాటు అప్పటికే ఉన్న కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లనూ చేర్చుతోంది. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం 3 నెలల రేషన్ ముందుగానే పంపిణీ చేసింది. దీంతో ఆగస్టు వరకు రేషన్ కోసం షాపులకు వెళ్లాల్సిన అవసరం రాలేదు. నకిలీ కార్డులు, చనిపోయిన లబ్ధిదారుల పేర్లను కొనసాగించడం వంటి మోసాలను అడ్డుకోవడం, రేషన్ పంపిణీ విధానాన్ని పారదర్శకంగా మార్చేందుకు కేంద్రం ఆధార్ ఆధారిత ఈ-కేవైసీని తప్పనిసరి చేసింది.

94,72,422 కి చేరిన రేషన్ కార్డుల సంఖ్య : రాష్ట్రంలో గత ఆరు నెలల్లో 41 లక్షల మందికి ప్రభుత్వం కొత్తగా రేషన్ పంపిణీ చేసింది. కొత్తగా పంపిణీ చేయనున్న వాటితో కలిపి రేషన్ కార్డుల సంఖ్య 94,72,422కి చేరనుంది. మొత్తంగా 3.14కోట్ల మందికి లబ్ధి చేకూరనుంది. ప్రభుత్వం రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసింది. ఆధార్ నంబర్ ఉన్నవారు అధికారిక వెబ్‌సైట్‌లో తమ కార్డు వివరాలను చెక్ చేసుకుని రేషన్ బియ్యం తీసుకున్నారు. గ్రేటర్ పరిధిలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో సుమారు రెండు లక్షల కటుంబాల వరకు కొత్త కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు పౌరసరఫరాల శాఖ అధికార గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రజాపాలనలో, మీసేవ ద్వారా వీరంతా రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. పౌర సరఫరాల శాఖ ఇప్పటికే విచారణ పూర్తిచేసి కొందరికి కార్డులు మంజూరు చేశారు.దరఖాస్తుల ఆధారంగా కార్డులు మంజూరు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మీ సేవా కేంద్రాలు, ప్రజా పాలన కార్యక్రమాలు, గ్రామ సభలు కుల గణన సర్వేల ద్వారా వచ్చిన దరఖాస్తుల ఆధారంగా కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తున్నారు. ఇప్పటికే ఉన్న రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పుల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో చాలా మందికి కుటుంబ సభ్యుల పేర్లు జోడించారు. ప్రతి ఒక్కరూ తమ రేషన్ కార్డులో ఉన్న కుటుంబ సభ్యుల పేర్లను ఆన్‌లైన్ ద్వారా తెలుసుకోవచ్చు. తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక వెబ్ పోర్టల్‌ను ప్రారంభించింది. దీని ద్వారా పాత, కొత్త రేషన్ కార్డులకు సంబంధించిన సమాచారాన్ని సులభంగా పొందవచ్చు. మార్పులు, చేర్పుల కోసం దరఖాస్తు చేయని వారు కూడా ఈ పోర్టల్ ద్వారా తమ పేర్లను చెక్ చేసుకోవచ్చు. తెలంగాణలో ప్రభుత్వ పథకాలను అమలు చేయడానికి రేషన్ కార్డులను ముఖ్యమైన పత్రాలుగా పరిగణిస్తుండడంతో రేషన్ కార్డుల కోసం పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. తెలంగాణలో ఏ జిల్లాలో రేషన్ కార్డు ఉన్నా, ఏ రేషన్ షాపుకు వెళ్లినా, లబ్ధిదారులకు రేషన్ సరుకులు ఇస్తున్నారు.

# బస్తర్‌లో నక్సల్ అగ్రనేతల కోసం వేట

%దేశంలోని కొన్ని రాష్ట్రాలలో నక్సల్స్ ఆటకట్టు చర్యలను మరింతగా వేగిరపర్చాలని కేంద్రం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఛత్తీస్‌గఢ్‌లోని అత్యంత మారుమూల అటవీ దుర్భేధ్య ప్రాంతాలలో భద్రతా బలగాలు 30 కి పైగా కొత్త స్థావరాలను ఏర్పాటు చేసుకుంటాయి. ఈ పదాతిదళ స్థావరాలతో పాటు సిఆర్‌పిఎఫ్ , కోబ్రా దళాలకు చెందిన ప్రత్యేక విభాగాలను కూడా ఆయా ప్రాంతాలలో ఏర్పాటు చేస్తారని అధికార వర్గాలు శనివారం తెలిపాయి.దేశవ్యాప్తంగా 2026 మార్చి నాటికి నక్సలిజం ఆనవాళ్లు లేకుండా చేయాలనే లక్ష్యం నెరవేర్చుకునేందుకు అనువైన సాధనాసంపత్తిని, స్థావరాల సంఖ్య పెంపుపై దృష్టి సారిస్తారు. ప్రత్యేకించి చత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు అగ్రనేతల ఉనికిని పసికట్టేందుకు , వారి ఆటకట్టించేందుకు వ్యూహరచన చేశారు. శు క్రవారం రాయ్‌పూర్‌లో ఈ మేరకు అత్యున్నత స్థాయి సమావేశం జరిగింది.ఇందులో కేంద్ర హోం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్, ఇంటలిజెన్స్ బ్యూరో (ఐబి) డైరెక్టర్ తపన్ దేకా, సిఆర్‌పిఎఫ్ డైరెక్టర్ జనరల్ జ్ఞానేంద్ర ప్రతాప్ సింగ్ , చత్తీస్‌గఢ్ డిజిపి అరుణ్ దేవ్ గౌతమ్ ఇతర సీనియర్ అధికారులు హాజరయ్యారు. ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో జరిగిన ప్రత్యేక సమావేశంలో క్షేత్రస్థాయిలో తలెత్తే పలు సవాళ్లను సమీక్షించారు. వినూత్నంగా సంతరించుకునే బలంతో మారుమూల ప్రాంతాలకు చొచ్చుకువెళ్లేందుకు అవసరం అయిన ఏర్పాట్లు చేసుకుంటారని వెల్లడించారు. కొత్త యూనిట్లకు అవసరం అయిన జవాన్లను, ఏర్పాట్లను భేటీలో సమీక్షించారు. ఇప్పటి వర్షాకాలం పూర్తికాగానే బస్తర్ ప్రాంతంలో నవంబర్ నెలలో కొత్తగా ఫార్వర్డ్ ఆపరేషన్ బేస్‌లు '(ఫాబ్) లు ఏర్పాటు చేసుకుంటారు. దేశవ్యాప్తంగా చూసుకుంటే ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతమే ఇప్పుడు ఎక్కువగా నక్సల్స్ చర్య కేంద్రంగా ఉంది. ఇక్కడ తమకు ఉన్న పట్టుతోనే నక్సలైట్ల బృందాలు ఎప్పటికప్పుడు తమ దాడులకు పదును పెట్టుకుంటున్నాయి.నక్సల్స్ అగ్రనేతల ఉనికిని గుర్తించి వారి నుంచి ఎటువంటి కార్యాచరణ లేకుండా చేసేందుకు , అవసరం అయితే వారిని మట్టుపెట్టేందుకు తగు వ్యూహాలతో ముందుకు వెళ్లాలని సంకల్పించారు. ఈ ప్రాంతంలోపలికి వెళ్లి తమ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసేందుకు భద్రతా బలగాలకు అనువైన మరింత శిక్షణతో పాటు వారి మానస్థిక స్థయిర్యం పెంచేందుకు , చర్చల్లో వారి ప్రమేయం మరింతగా ఇనుమడింపచేసేందుకు అవసరం అయిన పద్ధతులు , పాటించాల్సిన మార్గాల గురించి కూడా ఉన్నత స్థాయి సమావేశంలో సమీక్షించారు. త్వరలోనే కార్యాచరణకు దిగుతారు.

# నాపై ఆరోపణలు వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నా

సిఎం రేవంత్‌రెడ్డి నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఓ వైపు రైతులు యూరియా కొరతతో ఇబ్బంది పడుతుంటే ఇలాంటి దిగజారుడు రాజకీయాలు మంచివి కావు అని హితవు పలికారు. తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడమే తమ ముందున్న కర్తవ్యం అని పేర్కొన్నారు. కెసిఆర్ నాయకత్వంలో మళ్లీ అధికారంలోకి వస్తామని హరీష్‌రావు ధీమా వ్యక్తం చేశారు.

బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావుతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు సహా పార్టీ ముఖ్యనేతలతో శనివారం సమావేశమయ్యారు. హరీష్ రావుపై ఎంఎల్‌సి కవిత చేసిన ఆరోపణలు, తాజా రాజకీయ పరిస్థితులపై ఈ సమావేశంలో చర్చించినట్లు సమాచారం. ఎంఎల్‌సి పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి లక్ష్మారెడ్డితో పాటు పలువురు మాజీ ఎంఎల్‌సిలు, పార్టీ ముఖ్యనేతలు సమావేశంలో పాల్గొన్నారు. ఎంఎల్‌సి కవిత మాజీ మంత్రి హరీష్‌రావు, ఎంఎల్‌సి పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిపై చేసిన ఆరోపణలపై సమావేశంలో చర్చించినట్లు తెలిసింది.కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సిబిఐ విచారణతో పాటు కవిత ఆరోపణల నేపథ్యంలో కెసిఆర్‌తో హరీష్‌రావు భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు, కవిత రాజీనామా, పార్టీ ముఖ్యనేతలపై ఆమె ఆరోపణలు తదితర అంశాలపై అనుసరించాల్సిన వ్యూహంపై ఈ సమావేశంలో చర్చించినట్లు సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టును సిబిఐకి ప్రభుత్వం అప్పగించిన విషయంపై ఆదివారం కూడా సమావేశాలు కొనసాగే అవకాశం ఉంది. ఈ మేరకు ఆదివారం సమావేశాల తరువాత మీడియా సమావేశం లేదా ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది.

**ఫరూక్ హుస్సేన్‌కు జన్మదిన శుభాకాంక్షలు**

మాజీ ఎంఎల్‌సి ఫరూక్ హుస్సేన్ తన జన్మదినం సందర్భంగా మాజీ మంత్రులు కెటిఆర్, హరీష్ రావులను శనివారం ఎర్రవెల్లి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి ఫరూక్‌కి కెటిఆర్,హరీష్ రావులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# రూ.12000 కోట్ల డ్రగ్స్ దందా

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన డ్రగ్స్ కేసుకు సంబంధించి మూలాలు నగరంలో బయటపడ్డాయి. మహారాష్ట్ర క్రైం బ్రాంచ్ పోలీసులు శనివారం నగరంలోని చర్లపల్లిలోని డ్రగ్స్ తయారీ యూ నిట్‌పై దాడి చేసి తనిఖీలు నిర్వహించడం తీవ్ర కలకలం సృష్టించింది. సోదాల్లో పోలీసులు రూ.11.58కోట్ల విలువైన డ్రగ్స్ ముడిసరుకులను స్వాధీనం చేసుకున్నారు. ఫ్యాక్టరీల్లో 5.790 కిలోల ఎమ్‌డి మందులు, 35,500 లీటర్ల రసాయనాలు, 950 కిలోల పౌడర్, ఔషధాల తయారీకి ఉపయోగించే పదార్థాలను స్వా ధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ సుమారు రూ. 12వేల కోట్ల వరకు ఉం టుందని అంచనా. ఈ కేసులో మహారాష్ట్ర పోలీసులు ఇప్పటి వరకు 13మందిని అరెస్టు చేశారు. పోలీసులు కథనం ప్రకారం%ౌ%నగరంలోని రాంనగర్ గుండుకు చెందిన ఒలేటి శ్రీనివాస్ విజయ్, తనాజీరావు గతంలో జివికె ల్యాబరేటరీలో పనిచేశారు. ఉద్యోగం మానివేసిన తర్వాత నాలుగేళ్ల క్రితం హైదరాబాద్‌లోని చర్లపల్లి పారిశ్రామికవాడలోని నవోదయనగర్ , నాచారం పారిశ్రామికవాడలో షెడ్డులను అద్దెకు తీసుకుని వాగ్దేవి ల్యాబరేటరీ పేరుతో పరిశ్రమలను ఏర్పాటు చేశా రు.చర్లపల్లి, నవోదయనగర్‌లోని పరిశ్రమలో డ్రగ్స్‌లో వినియోగించే ముడిసరు కు తయారు చేసి, నాచారం పారిశ్రామికవాడలోని ల్యాబ్‌లో డ్రగ్స్‌ను తయారు చే స్తున్నారు. ఇలా తయారు చేసిన మెఫ్‌డ్రోన్ డ్రగ్స్‌ను



ముంబాయి, దేశంలోని ఇత ర ప్రాంతాలకు చెందిన స్మగ్లర్లకు విక్రయిస్తున్నారు. గత నెల 8వ తేదీన క్రైం బ్రాంచ్ పోలీసులు బంగ్లాదేశ్‌కు చెందిన ఫాతిమా మురాద్ షేక్ అలియాస్ మొ ల్లా (23) అనే మహిళ వద్ద నుంచి 105 గ్రాముల ఎండి (మెఫెడ్రోన్) డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆమెను అరెస్టు చేసి విచారించగా పదిమంది వ్యక్తుల పేర్లు బయటికి రావడంతో వారిని అరెస్టు చేశారు. అదుపులోకి తీసుకున్న వారి వద్ద నుంచి 178 గ్రాముల ఎండి డ్రగ్స్, రూ. 2.97లక్షలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కస్టడీకి తీసుకున్న ముంబయి క్రైం బ్రాంచ్ పోలీసులు విచారించగా తమకు డ్రగ్స్ తెలంగాణ రాష్ట్రం నుంచి సరఫరా అవుతున్నట్లు బయటపెట్టారు. దీంతో పోలీస్ ఇన్స్‌స్పెక్టర్ ప్రమోద్ బదఖ్ ఆధ్వర్యంలో నగరానికి వచ్చిన బృందం చర్లపల్లి, నాచారంలో తనిఖీలు నిర్వహించారు.గత రెండు రోజులుగా చర్లపల్లి నవోదయనగర్‌లో, నాచారం పారిశ్రామికవాడలో విచారణ చేసిన పోలీసులు ముంబయి థానేలో 11 మందిని, చర్లపల్లి, నవోదయనగర్‌లో విజయ్ శ్రీనివాస్, నాచారంలో తనాజీరావును అరెస్టు చేశారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన మహారాష్ట్ర పోలీసులు స్థానిక కోర్టులో హాజరుపర్చి ముంబయికి తరలించారు. అక్కడి కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్‌కు తరలించనున్నట్లు మహారాష్ట్ర క్రైం బ్రాంచ్ పోలీసులు తెలిపారు

## ట్రంప్ నోట.. రోజుకో మాట

అడగ్గా..కచ్చితంగా అని ట్రంప్ బదులిచ్చారు. ' నేను ఎప్పుడూ అదే కోరుకుంటా. ప్రధాని మోడీతో నేను ఎప్పుడూ స్నేహంగానే ఉంటాను. ఆయన గొప్ప ప్రధాని. కానీ ప్రస్తుత సమయంలో ఆయన చేస్తున్నది నాకు నచ్చడం లేదు. భారత్ అమెరికా మధ్య ప్రత్యేకమైన సంబంధం ఉంది. దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ' అని సమాధానమిచ్చారు. ఇటీవల మోడీ అమెరికాలో పర్యటించిన విషయాన్ని కూడా ఆయన గుర్తు చేశారు. అంతకు ముందు భారత్, రష్యాలను అమెరికా కోల్పోయిందని, అవి రెండూ చైనా చీకటి వలయంలో చిక్కుకున్నాయని, ట్రంప్‌ట్రూత్ సోషల్‌లో వ్యాఖ్యానించారు. భారత ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్ కలిసి ఉన్న ఫోటోను కూడా పంచుకున్నారు. ఆ మూడు దేశాలు సుదీర్ఘ, సుసంపన్న భవితవ్యం కలిగి ఉండాలని కోరుకుంటున్నట్టు వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రష్యా, ఉత్తరకొరియాలతో కలిసి చైనా తమపై కుట్ర పన్నుతున్నట్టు ఉందని ఆయన ఆరోపించారు.'

'అధికారం లోకి వస్తే ఒక్క రోజులోనే రష్యా ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేస్తా ' అధ్యక్ష ఎన్నికల సమయంలో ట్రంప్ పదేపదే చెప్పిన మాట ఇది. అయితే ఆ హామీని తాను నెరవేర్చలేకపోతున్నానని ట్రంప్ తాజాగా అంగీకరించారు. ఆ యుద్ధం ఆపడం చాలా ఈజీ అనుకున్నానని, కానీ తన హయాంలో చూసిన అత్యంత క్లిష్టమైన ఘర్షణ ఇదేనని వ్యాఖ్యానించారు. అమెరికా కాంగ్రెస్ సభ్యులకు ట్రంప్ వైట్‌హౌస్‌లో ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రపంచ వ్యాప్తంగా ఏడు సుదీర్ఘ యుద్ధాలను తాను ఆపానని మరోసారి అన్నారు. అయితే రష్యాఉక్రెయిన్ యుద్ధాన్ని మాత్రం ఆపలేకపోయానని తెలిపారు.2023 జీ 20 శిఖరాగ్ర సదస్సును మియామి లోని తన సొంత గోల్ఫ్ రిసార్ట్‌లో నిర్వహించనున్నట్టు ట్రంప్ ప్రకటించారు. వచ్చే ఏడాది డిసెంబరులో ఈ సమ్మిట్ జరగనుంది. అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్‌ను డిపార్ట్‌మెంట్ ఆఫ్ వార్ గా మార్చే ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారు.

ట్రంప్ వ్యాఖ్యలను అభినందించిన మోడీ

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన తాజా వ్యాఖ్యలపై భారత ప్రధాని నరేంద్రమోడీ స్పందించారు. ట్రంప్ భావాలను , ఇరుదేశాల సంబంధాలపై సానుకూల దృక్పథాన్ని అభినందిస్తున్నట్టు తెలిపారు. ఈ మేరకు ఓ న్యూస్ ఏజెన్సీ ప్రచురించిన కథనంపై మోడీతన ఎక్స్ ఖాతా నుంచి స్పందించడం గమనార్హం. తనను గొప్ప ప్రధాని అంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై మోడీ స్పందించారు. ట్రంప్ భావాలను, ఇరు దేశాల సంబంధాలపై సానుకూల దృక్పథాన్ని అభినందిస్తున్నట్టు తెలిపారు. భారత్, అమెరికా మంచి భవిష్యత్తు , వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయని ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు.

## బాలాపూర్ లడ్డు@35లక్షలు

/బాలాపూర్: వినాయకుడి లడ్డుకు ఎంతటి ప్రాధాన్యత, క్రేజీ ఉన్న విషయం తెలిసిందే. వేలు.. లక్షలు, కోట్లు ధరలు పెట్టి గణనాథుడిల డ్డూలను కైవసం చేసుకున్నారు. బండ్లగూడ జాగీరులో రికార్డు స్థాయిలో రూ.2.32 కోట్లు పలకగా, బాలాపూర్ వినాయకుడి లడ్డూను రూ.35 లక్షలకు దక్కించుకున్నారు. కాగా, కొత్తపేట్‌లో ఓ విద్యార్థి అనూహ్యంగా కేవలం రూ.99కే దక్కించుకోవడం విశేషం.నగర శివార్లలోని రిచ్‌మండ్ విల్లాలో గణనాథుడి లడ్డుకు రికార్డు ధర పలికింది. విల్లా సభ్యులు ఏకంగా రూ.2.32 కోట్లకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ గేటెడ్ కమ్యూనిటీలో లడ్డు ధర గతేడాది కన్నా భారీగా పలకడం గమనార్హం. గండిపేట్ మండల పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని రిచ్‌మండ్ విల్లాస్‌లో ప్రతి యేడాదిలాగే ఈ ఏడాది సైతం గణనాధుని లడ్డు వేలంపాట అంద రి దృష్టిని ఆకర్షించింది. గత ఏడాది ఇక్క డ గణపతి లడ్డూ వేలంపాటలో రూ.1.87 కోట్లు పలికిన విషయం తెలిసిందే. ఈసారి 10 కేజీల గణపతి లడ్డు వేలం పాటలో అత్యధికంగా రూ.2.32కోట్లు పలికి చరిత్ర సృష్టించింది. వేలం పాటలో కమ్యూనిటీ సభ్యులు ఈ లడ్డును దక్కించుకోవడం మరో విశేషం. వేలం పాట ద్వారా వచ్చే ఈ డబ్బుతో రిచ్‌మండ్ విల్లా ద్వారా ఏర్పాటుచేసిన ట్రస్టు తరపున ప్రతియేటా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని నిర్వాహకులు తెలిపారు. అనాథ పిల్లలకు, వృద్దులకు చేయూత నిస్తున్నామని తెలిపారు. విల్లా సభ్యులందరీ సహకారంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.బాలాపూర్ వినాయకుడి లడ్డుకు రికార్డుస్థాయి ధర పలికింది. శనివారం నిర్వహించిన వేలం పాటలో కర్మన్‌ఘాట్‌కు చెందిన స్టీల్‌వ్యాపారి, బిజెపి నేత లింగాల దశరథ్‌గౌడ్ రూ.35 లక్షలకు దక్కించుకున్నారు. బాలాపూర్ లడ్డు అంటే తనకు ఎంతో ఇష్టమని..వేలం పాటలో దక్కించుకున్న ఈ లడ్డును ప్రధాని నరేంద్రమోడికి అందజేస్తానని దశరథ్‌గౌడ్ తెలిపారు.కొత్తపేట్‌లో అనూహ్యంగా కేవలం 99 రూపాయలకే వినాయకుడి లడ్డును విద్యార్థి దక్కించుకోవడం విశేషం. కొత్తపేట్ ఏకదంత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయకుడి లడ్డుకు లక్కీ డ్రా చేపట్టారు. ఈ డ్రాలో బిబిఏ చదువుతున్న సాక్షిత్‌గౌడ్ రూ.99కే 333 కేజీల లడ్డూను కైవసం చేసుకున్నారు. లక్షలు, కోట్ల రూపాయలు పలుకుతున్న వినాయకుడి లడ్డును కేవలం 99 రూపాయలకే దక్కించుకోవడం విశేషం.ఖానాపూర్‌లో రూ.14 లక్షలుగండిపేట్ మండల పరిధిలోని ఖానాపూర్‌లోని శ్రీ వరసిద్ది వినాయక లడ్డును రూ.14.01లక్షలకు మస్కూరి శంకరయ్య కుటుంబ సభ్యులు వేలంపాటలో దక్కించుకున్నారు.అత్తాపూర్‌లో రూ.12.51 లక్షలుఅత్తాపూర్‌లోని న్యూస్టార్స్ భక్త సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి లడ్డును గుమ్మడి భూపాల్‌రెడ్డి కుటుంబం రూ.12.51లక్షలకు దక్కించుకున్నారు.

## గణేష్ నిమజ్జనం ఛాలెంజింగ్‌గా ఉంటుంది: సిపి

దేశంలోనే హైదరాబాద్ నగరం అత్యంత సున్నితమైన నగరమని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ అన్నారు. నేషనల్ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న 170మంది ట్రైనీ ఐపిఎస్‌లు టిజిఐసిసిసిలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్‌ను శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరంలో 10ఏళ్ల నుంచి విధులు నిర్వర్తిస్తున్నానని తెలిపారు. గణేష్ ఉత్సవాల బందోబస్తు నిర్వహించడం 13వ సారి అని, హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా నాలుగోసారి అని తెలిపారు. హైదరాబాద్ దేశంలోనే అత్యంత సున్నితమైన, విస్తారమైన నగరాల్లో ఒకటని, ఇక్కడ అన్ని వర్గాల ప్రజలు నివసిస్తున్నారని, అందుకే పండుగల నిర్వహణ చాలా ముఖ్యమని తెలిపారు. ఈ ఏడాది నిమజ్జనం కోసం చివరి రోజున సుమారు 25,000 విగ్రహాలు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇంత భారీ స్థాయిలో జరిగే ఉత్సవంలో ఎలాంటి తొక్కిసలాటలు జరగకుండా భద్రత కల్పించడం చాలా ముఖ్యమని చెప్పారు.

గణేష్ ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబీ, బోనాలు, దసరా నవరాత్రులు, హనుమాన్ ర్యాలీ, శ్రీరామనవమి ర్యాలీ వంటి పండుగల సందర్భంలో పోలీసుల పాత్ర కీలకమని తెలిపారు. హైదరాబాద్ పోలీసులు తీసుకుంటున్న కార్యాచరణ ప్రణాళిక , సన్నాహాలు , వ్యూహాలు, ఇతర చర్యల గురించి ఒక పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఆన్‌లైన్ అనుమతి ఫారాలు, విగ్రహాలకు జియోట్యాగింగ్, డ్రోన్‌లు, యాప్‌లు, సీసీటీవీల వాడకం, , మల్టీ-ఏజెన్సీ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ వంటి సాంకేతికతను పోలీసులు ఎలా వినియోగిస్తున్నారో తెలిపారు.కార్యక్రమంలో అకాడమి డిప్యూటీ డైరెక్టర్ రామ్ నివాస్ సేపట్, అసిస్టెంట్ డైరెక్టర్ కల్మేశ్వర్ సింగన్వార్, డిసిపి పుష్ప, తదితరులు పాల్గొన్నారు

## ఉత్తుత్తి ఉగ్రవాద బెదిరింపులు..

## జ్యోతిష్కుడు అరెస్టు



లక్నో: ముంబైలోని గణేశ్ పండుగ సందర్భంగా మానవ బాంబు పేలుళ్లకు కుట్ర పన్నారని బెదిరింపు సందేశం వాట్సాప్‌లో పెట్టినందుకు నోయిడాలోని సెక్టార్-79లో ఉంటున్న 50 ఏళ్ల వ్యక్తిని ముంబై పోలీసులు శనివారం అరెస్టు చేశారు. పాట్నాకు చెందిన అశ్విన్ కుమార్ సుప్రా గత ఐదు సంవత్సరాలుగా నోయిడాలోని సెక్టార్ 79లో నివసిస్తున్నాడు, జ్యోతిష్కుడు, వాస్తు సలహాదారుడిగా పనిచేస్తున్నాడు. లష్కరే జిహాదీకి చెందిన 14 మంది ఉగ్రవాదులు 400 కిలోల ఆర్‌డిఎక్స్‌తో 34 వాహనాల్లో ముంబైలోకి ప్రవేశించారని, కోటి మంది వరకు ప్రాణాలను బలిగొనే భారీ పేలుడుకు ప్రణాళిక వేస్తున్నారని నిందితుడు గురువారం రాత్రి ముంబై పోలీసులకు వాట్సాప్ సందేశం పంపాడు.ముంబై పోలీసులు ఈ కేసును క్రైమ్ బ్రాంచ్‌కు అప్పగించారు. కాగా క్రైమ్ బ్రాంచ్ పోలీసులు దర్యాప్తు చేసి నోయిడాకు చెందిన అశ్విన్ కుమార్ దానిని పంపారని గుర్తించారు. అతడి మొబైల్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని తమదైన పద్ధతిలో విచారించాక అతడు తనకు స్నేహితుడుగా మారిన శత్రువు బీహార్ వాసి ఫిరోజ్‌ను ఇరికించడానికే అలా చేశానని ఒప్పుకున్నాడు. ఫిరోజ్ పెట్టిన తప్పుడు కేసు కారణంగానే అశ్విన్ 2023లో పాట్నాలో మూడు నెలల జైలు శిక్ష అనుభవించాడని సమాచారం.

# వేలంపాటలో ఘనునాదుని లడ్డుని దక్కించుకున్న బోయిని సురేష్



సత్యమేవ జయతే జహీరాబాద్ 06 సెప్టెంబర్సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం మల్చల్మ గ్రామం లో గ్రామానికి చెందిన బోయిని సురేష్ మణికంఠ ట్రావెల్స్ యజమాని శనివారం గ్రామంలోని గణేష్ నిమజ్జనం సందర్బంగా లడ్డు వేలం పాటలో రూ. 162000 రూపాయలకు దక్కించుకున్నారు. సురేష్ ప్రతి సంవత్సరం లడ్డు ను వేలం పాటలో దక్కించుకుంటాడు ఇది ఐదవ సారి కైవసం చేసుకోవడం తో అయన సంతోషం వ్యక్తం చేశారు..ఘననాదుడు ఆ కుటుంబాన్ని ఆయురారోగ్యాలతో చల్లగా చూడాలని,ఘననాధుని లడ్డు దక్కడంతో ఆయన కుటుంబికులు, బందుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

# కంటోన్మెంట్ బోర్డు ఆరవ వార్డు సీతారాంపురం శివ పంచాయత హనుమాన్ ఆలయంలో గణేష్ నవరాత్రి మహోత్సవాలు



సత్యమేవ జయతే - కంటోన్మెంట్కంటోన్మెంట్ : పురస్కరించుకొని ఈ రోజు అన్నదానం నిర్వహించారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిధిగా హాజరై అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సాయిబాబా యాదవ్. చారి. మనోహర్. ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు..అదేవిధంగా

రాజధాని కో-ఆపరేటివ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.గణేష్ మండపంలో గణపతి కళ్యాణం.నిర్వహించారు. ఈ కళ్యాణం మహోత్సవంలో జంపన ప్రతాప్ హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షుడు చెన్నకేశవులు, ఉపాధ్యక్షుడు జైహింద్ కుమార్, జనరల్ సెక్రెటరీ ప్రసాద్,.. కల్యాణంలో కూర్చున్నవారు సందేశ్ కుటుంబ సభ్యులు..భారతి అవెన్యూ ఎంక్లేవ్,హాల్ కాలనీ.. వాసులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నగర్ లడ్డును వేలం పాటలో దక్కించుకున్న కర్క నాగరాజు



సత్యమేవ జయతే - మూసాపేట్ మూసాపేట్ : మూసాపేట్ అంబేద్కర్ నగర్ లో ఈరోజు జరిగిన లడ్డు వేలం పాటలో లడ్డు ను కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు. సి అధ్యక్షులు కర్క నాగరాజు పాటలో పాల్గొని వినాయకుడి లడ్డు ను 11,118 రూపాయలకు సొంతం చేసుకున్నారు. అనంతరం ఉత్సవ కమిటీ నిర్వాహకులు కర్క నాగరాజు ను శాలువా తో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్క పెంటయ్యా, కర్క డాకయ్యా, కర్క రమేష్, కర్క ప్రవీణ్ కుమార్, కర్కతేజశ్రీ, కర్క మహేష్, రమేష్ పాటిల్, భరత్, శివ, కర్క జితేందర్, కర్క లోహిత్ రాజ్, కర్క కార్తీక్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బిబీసీ కులాల బీసీసంఘాల ఐక్యవేదిక సమావేశం ముఖ్యఅతిధిగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణన్న:



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ బీసీ సంఘాల నాయకులకు పిలుపు 2025 సెప్టెంబర్ 07 లో తేదీనలిఆదివారం నీరుషా బ్యాంకెట్ హాల్ లో రత్నాదీప్ సూపర్ మార్కెట్ పైన ఐదవా అంతస్తులో ఉదయం10. 00 గంటలకు సమావేశం నిర్వహించబడును.

- వేదిక : నీరుషా బ్యాంకెట్ హాల్ సాంటమారియా స్కూల్ పక్కన, నియర్ శేరిలింగంపల్లి రైల్వే స్టేషన్

బీసీ నాయకులు అందరూ ఆహ్వానితులే బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ అన్ని బీసీ కులాలకు పిలుపునిచ్చారు.

# బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు









సత్య మేవ జయతే. నారాయణ ఖేడ్

నారాయణ ఖేడ్ మాజీ ఎంమ్మెల్యే శ్రీ మహా రెడ్డి భూపాల్ రెడ్డి సమక్షంలో

బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ జిల్లా మహిళా పార్టీ అధ్యక్షురాలు భవాని నరసింహాచారి గారులి

మాజీ ఎంపీటీసీ దాము బిజెపి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

శంకరంపేట్(అ) పట్టణంలో..

ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు మరియు నారాయణఖే నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చక మోసం చేస్తుందని అలాగే స్థానికంగా ఎంపీ మరియు ఎమ్మెల్యే గారు నియోజకవర్గనీ అభివృద్ధి చేస్తామని చెప్పి పదవులు పొంది అభివృద్ధి చేయకా పోగా మహిళలను అవమానిస్తున్నారని భావించి..

ఈ నారాయణఖేడ్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారు గారితోనే అభివృద్ధి చెందుతుందని..

లిగౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

చేరిన వారిలో హరి కిషన్, యాదగిరి, స్వరూప, రేఖ, విట్టల్, రోషి రెడ్డి, మల్లన్న,

వీరితోపాటు వీరి అనుచరులు సుమారు 200 మంది గౌరవ మాజీ ఎమ్మెల్యే గారి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

వారిని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ వైస్ ఎంపీపీ రమేష్, కల్హేర్ మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్,మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సురేష్ గౌడ్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు యాదుల,%జుఖుఎం% చైర్మన్ సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు సుభాష్, %జుఖుఎం% వైస్ చైర్మన్ కోణం అంజయ్య, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దత్తు, మాజీ ఎంపీటీసీలు యాకూబ్, వెంకటేశం, మాజీ సర్పంచులు శంకరయ్య, శంకర్ గౌడ్, రవీందర్, అశోక్, ప్రకాష్, సుభాష్ నాయక్, నవీన్ గౌడ్, రాములు నాయక్, విట్టల్ గౌడ్, నరసింహులు సెట్, మాజీ ఉపసర్పంచ్ అంజయ్య, మాణిక్ రెడ్డి,%జుఖుఎం% డైరెక్టర్లు విజయ్, అశోక్, రాజా గౌడ్, నీలకంటి విట్టల్, సాయిలు, రామ్ రెడ్డి, భూమ్ రెడ్డి,రామ్ రెడ్డి, సాయి గోండ, చంద్రకాంత్ రావు పటేల్,సంగమేశ్,నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# హైదరాబాద్ అడ్డాగా భారీగా డ్రగ్స్ రాకెట్!!!



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : హైదరాబాద్ శివారు లోని చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతం కేంద్రంగా నడుస్తున్న అతిపెద్ద డ్రగ్స్ రాకెట్‌ను ముంబై పోలీసులు ఛేదించారు. ఓ...రసాయన ఫ్యాక్టరీ ముసుగులో మాదకద్రవ్యాలు తయారు చేస్తున్న లిఈ ముఠా గుట్టును రట్టు చేసి, సుమారు రూ. 12,000 కోట్ల విలువైన ఎండీ (మెఫెడ్రోన్) డ్రగ్‌ను, ముడి రసాయనాలను స్వాధీనం చేసుకున్నారు.

వివరాల్లోకి వెళితే.. మహారాష్ట్రకు చెందిన మీరా-భయందర్, వసాయి-విరార్ పోలీసులు కొన్నాళ్లుగా ఓ డ్రగ్స్ ముఠాపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో తమ గూఢచారులను రంగంలోకి దించి వారాల పాటు రహస్య ఆపరేషన్ నిర్వహించారు. ముఠా మూలాలు హైదరాబాద్‌లోని చర్లపల్లిలో ఉన్నట్లు పక్కా సమాచారం అందుకున్న పోలీసులు, స్థానిక ఫ్యాక్టరీపై మెరుపుదాడి చేశారు.

వాఘ్దేవి ల్యాబ్స్' అనే నకిలీ లైసెన్స్‌తో నడుస్తున్న ఈ ఫ్యాక్టరీలో అత్యాధునిక పరికరాలతో భారీ ఎత్తున డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఈ..దాడిలో ఫ్యాక్టరీ యజమాని, రసాయన నిపుణుడైన శ్రీనివాస్‌తో పాటు అతని సహచరుడు తానాజీ పాతే, ఓ విదేశీయుడు సహా మొత్తం 12 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.

నిందితుల నుంచి ప్రాథమికంగా 100 గ్రాముల ఎండీ డ్రగ్, రూ. 25 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఫ్యాక్టరీలో జరిపిన సోదాలలో డ్రగ్స్ తయారీకి వినియోగించే సుమారు 32,000 లీటర్ల రసాయనాలతో పాటు, భారీ ఉత్పత్తి యూనిట్లను కూడా సీజ్ చేశారు. ఈ ఫ్యాక్టరీ నుంచి తయారైన మాదకద్రవ్యాలను మహారాష్ట్రతో పాటు అనేక ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఇంత పెద్ద నెట్‌వర్క్ హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తుండటం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ కేసులో ఇంకా ఎవరెవరికి సంబంధాలున్నాయనే కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

# వికారాబాద్ లో వినాయకుల శోభ యాత్ర లో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్...





సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..వికారాబాద్ పట్టణంలోని న్యూ గంజ్ లో గణేష్ శోభయాత్రను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ గారు.ఈసందర్భంగా గణేష్ యూత్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాదం వితరణను ప్రారంభించిన స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ వినాయకుల పండగను 11 రోజుల పాటు పూజలు చేసినందుకు తెలంగాణా రాష్ట్ర ప్రజలు అందరు మంచిగా ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమం లో వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ దివిటీ,



సత్యమేవ జయతే - పటాన్ చెరుపటాన్ చెరు : ఉద్యమమే ఊపిరిగా నిరంతరం శ్రమించిన సీనియర్ బీహెచ్ఇఎల్ ఐఎన్టియుసి కార్మిక నేత శ్రీ జీ ఎల్లయ్య మృతి పట్ల పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, శేరి లింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ మరియు మాజీ ఎమ్మెల్యే శేరిలింగంపల్లి నియోజకవర్గం బిక్షపతి యాదవ్ గార్లు భెల్ యంఐజి ఫేజ్ 1 లోని ఎల్లయ్య గారి స్వగృహానికి వచ్చి తమ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృత్తి పట్ల సంతాపం వ్యక్తం చేస్తు, వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియజేస్తు వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని కోరుకున్నారు.

వారితో పాటు లేలిజాల పావని రవీందర్ (మాజీ కౌసిలర్, తెల్లాపూర్) లేలిజాల రవీందర్, సుధాకర్ రెడ్డి, కేబుల్ శ్రీను, మైటీ, ఎండీ అక్రమ్, మురళి, ప్రవీణ్ కుమార్, సుజీవన్, ఐఎన్టియుసి యూనియన్ సభ్యులు, భెల్ ఉద్యోగులు, కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భవాని వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం





సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్ వికారాబాద్ పట్టణంలోని బసంత్ కాలనీలోని భవాని వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయకునికి ఘనంగా వేడుకలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో చిన్నారులు పెద్దలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో వినాయకునికి ఊరేగింపులో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలైనటువంటి పాపిరెడ్డి పాండురంగ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి చరణ్ సింగ్ మహిళలు చిన్నారులు పాల్గొనడం జరిగింది

## తెలంగాణ ఎంపీల ఫోన్ నంబర్ లు

సత్యమేవ జయతే -హైదరాబాద్

1)ఈటెల రాజేందర్ - 8588866666
2) గడ్డం వంశి - 7337366637
3) Dk అరుణ - 9440296022
4) D.అరవింద్ - 984889999
5) కడియం kavya- 9885856065
6) బండి సంజయ్. - 9013997387
7) గొడం నగేష్ - 9013869991
8) బలరాం నాయక్ - 9490491644
9) రఘునందన్ రావ్ - 9494456789
10) మల్లు రవి - 9490794250
11) కిషన్ రెడ్డి - 9949099997
12) విశ్వేశ్వర్ రెడ్డి - 9849023345
13) సురేష్ కుమార్ - 9440859084
14) రఘు రాం రెడ్డి - 9866332082
15) ఓవైసీ - 9868180569
16) రఘు వీర్ - 9866603636
17) చమల కిరణ్ - 9908355699

## గణనాథుని శోభాయాత్రకు సర్వం సిద్ధం..




సత్యమేవ జయతే -సంగారెడ్డి

పెద్ద శబ్దాలతో కూడిన డి.జె సౌండ్స్ నిషేధం.., నిమర్జన సమయంలో సమయమనం పాటించాలి.. గణనాథుని శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలను సిసి కెమెరాల ద్వారా పర్యాయవేక్షించడం జరుగుతుంది..శోభాయాత్ర, నిమర్జన సమయంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సుమారు 800 మంది పోలీసులతో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు.. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ శనివారం నాడు జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో వినాయకుల నిమజ్జనాలు జరగనున్న నేపధ్యలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా సుమారు 800 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ గారు వివరించారు. జిల్లాలోని ప్రధాన పట్టణాలు సిసి కెమెరాల పర్యవేక్షణలో ఉన్నాయని, గణనాథుని శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలను సిసి కెమెరాల ద్వారా పర్యాయవేక్షించడం జరుగుతుందని, అల్లర్లు శృష్టించే వారిపై ప్రత్యేక నిఘా ఉంటుంది అన్నారు. జిల్లా షి-టీం బృందాలు నిరంతరం గస్తీ కాస్తూ.. ఆకతాయిలకు చెక్ పెట్టడం జరుగుతుంది అన్నారు. గణనాథుని శోభాయాత్ర ఊరేగింపులో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని, ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు నిబంధనలను పాటిస్తూ పోలీసువారి సూచనలను పాటించాలని సూచించారు. మత సాంప్రదాయాలకు అతీతంగా భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో శోభాయాత్రను పూర్తి చేయాలని అన్నారు. ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేయడం జరుగుతుందని అన్నారు. శోభాయాత్రను వీక్షించడానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రధాన కూడళ్లలో పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిమజ్జనం జరిగే చెరువులు, కుంటల వద్ద నీళ్ళలోనికి దిగకుండా బారికెట్స్ ఏర్పాటు చేయించడం జరిగిందని, విగ్రహాలను నిమర్జనం చేయడానికి క్రేన్ లను అందుబాటులో ఉంచడం జరిగిందని, ప్రమాదవశాత్తు అనుకోని ప్రమాదం జరిగిన తక్షణం స్పందించడానికి గజ-ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. సబ్-డివిజన్ల వారీగా డియస్పి లచే బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించడం జరుగుతుందని, అనుకోని సంఘటనలు ఎదురైనప్పుడు తక్షణం స్పందించి, గుంపును చెదరకొట్టడానికి స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, క్విక్ రియాక్షన్ టిమ్స్ సిద్ధంగా ఉంటాయన్నారు. గణేష్ ఉత్సవ కమిటీ, మండప నిర్వాహకులు పోలీసు వారితో సహకరించవలసిందిగా ఎస్పీ గారు సూచించారు.గణనాథుని శోభాయాత్ర, నిమజ్జన సమయంలో పాటించవలసిన సూచనలు:1. ఊరేగింపులో డి.జె. లకు అనుమతిలేదు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు.. 2. వినాయక విగ్రహములను తీసుకొనివెళ్లే వాహనములలో ఆయుధాలు, మందుగుండు సామగ్రి, టపాకాయలు, మండే స్వభావం కలిగిన పదార్థాలు అనగా పెట్రోలు, డీజిల్ మొదలగునవి ఉంచరాదు.3. విగ్రహాలను తీసుకొని వెళ్లే వాహనం మంచి కండిషన్ లో ఉండే విధంగా చూసుకోవాలి. 4. నిమజ్జనంలో పాల్గొనే వారు ఎలాంటి మత్తు పదార్థాలు సేవించకుండా నిర్వాహకులు జాగ్రత్తపడాలి.5. ఎలాంటి వదంతులను నమ్మకూడదు, అసత్య ప్రచారాలు చేసిన వ్యక్తుల పై డయల్ 100 ద్వారా లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వండి.

# మహబూబ్ నగర్ ఫస్ట్ శిక్షణా కేంద్రంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





సత్యమేవ జయతే - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబ్ నగర్ నగరం లోని మహబూబ్ నగర్ ఫస్ట్ శిక్షణా కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ మాట్లాడుతూ వంటింటికే పరిమితం అనుకున్న మహిళలను తమ కాళ్ళ మీద తాము నిలబెట్టేందుకు గౌరవ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు సంకల్పించి, మహబూబ్ నగర్ ఫస్ట్ పేరుతో మహిళలకు ఉచితంగా వివిధ కోర్సుల్లో నైపుణ్య శిక్షణ ఇప్పించడం తో వారికీ వివిధ మార్గాల్లో ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభించాయని ఆయన తెలిపారు. ఇప్పటివరకు 1000 మంది మహిళలకు వివిధ రకాల కోర్సుల్లో నైపుణ్య శిక్షణ ఇప్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ శిక్షణ సెంటర్ ను ఏర్పాటు చేసి మన మహబూబ్ నగర్ ఆడపడుచులకు తన సొంత నిధులతో నైపుణ్య శిక్షణ ఇప్పిస్తున్నందుకు ఎమ్మెల్యే గారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ కోర్సుల్లో మహిళలకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్న టీచర్లను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పిఎ అనిల్, మహబూబ్ నగర్ ఫస్ట్ ఇంచార్జీ నిజలింగప్ప, శిక్షకులు గౌతమి, కవిత, అనూష తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**- ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనది : ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు**




సత్యమేవ జయతే - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ : ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనది అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబ్ నగర్ ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో స్థానిక పసుల కిష్టారెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన సామూహిక గురుపూజోత్సవం వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుడు విద్యార్థులకు కేవలం జ్ఞానాన్ని అందించడమే కాకుండా విద్యార్థులలో దాగిన నైపుణ్యాలను వెలికితీసి, సద్గుణాలను పెంపొందించి వారిని ఉన్నంతగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాడని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, సరైన మార్గదర్శకత్వం అందించి, వారిలో ప్రేరణ నింపి, సమాజానికి స్ఫూర్తినిచ్చే పౌరులను తయారు చేయడం కేవలం ఉపాధ్యాయులకే సాధ్యం అవుతుంది అని, అది వారి గొప్పతనం అని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయుడు తమ బోధన మరియు జ్ఞానం ద్వారా గణనీయమైన ప్రభావం చూపి తరతరాలకు స్ఫూర్తి నిచ్చే గొప్ప వ్యక్తులను తయారు చేస్తారని ఆయన చెప్పారు.

మన మహబూబ్ నగర్ మట్టి బిడ్డలకు మంచి భవిష్యత్తు అందించాలంటే వారికి మంచి విద్యను అందించాలని, అదే లక్ష్యంతోనే మహబూబ్ నగర్ కు ఇంజనీరింగ్, లా కళాశాల మరియు ఐఐఐటి కళాశాలను తెచ్చామన్నారు. అత్యధిక సంఖ్యలో మన మహబూబ్ నగర్ పిల్లలే ఆయా కళాశాలల్లో విద్యను అభ్యసించాలని ఆయన ఆకాంక్షించారు. ఎన్ని ఆస్తులు ఉన్నప్పటికీ చదువుతో అవి సమానం కావు అన్నారు. మనం తెచ్చుకున్న ఐఐఐటి కళాశాలలో అత్యధిక శాతం మహబూబ్ నగర్ నియోజకవర్గం లోని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులే ఐఐఐటి కళాశాలలో ప్రవేశం పొందే విధంగా మీరు శ్రమించాలని ఆయన సూచించారు. మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చేయాలంటే ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థలు నాణ్యమైన విద్యను అందించడం ద్వారానే సాధ్యం అవుతుందని ఆయన చెప్పారు. అంతకుముందు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఖాజా పాషా, సీనియర్ ఉపాధ్యాయులు శ్రీ సూర్యనారాయణ గారు , రామకృష్ణ మఠం నిర్వహకులు రాజమల్లేష్ మరియు వివిధ ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అగాథంలోకి తెలంగాణ.. మేల్కొనండి రేవంత్ రెడ్డి గారూ..



సత్యమేవ జయతే - హైదరాబాద్హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిప్పులు చెరిగారు. తెలంగాణలో విద్యా వ్యవస్థ అథపాతాళంలోకి పోతుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. సాంఘిక సంక్షేమ గురుకుల కాలేజీల్లో ఇప్పటికీ పాఠ్య పుస్తకాలు అందలేదు. ఈ అంశంపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నేటి మూడు నెలలైంది. అయినా చాలా కాలేజీల్లో ఇప్పటికీ పాఠ్య పుస్తకాలు రాలేదని విద్యార్థులు రోదిస్తున్నారు. ఇందుకోసమేనా తమరు విద్యాశాఖను తమరి దగ్గరనే పెట్టుకున్నారా..? మీ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి దిశగా దూసుకుపోవడం లేదు.. ఇది నిజం.. అగాథంలోకి తెలంగాణ పోతుందని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఇప్పటికైనా మేల్కొనాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు.

## 11వ రోజు పోలీస్ శ్రీ ఓం గణేష్ మండలి వద్ద పూజా కార్యక్రమం నిర్వహించిన పోలీస్ కమిషనర్

సత్యమేవ జయతే- నిజామాబాద్ శనివారం ఉదయం 10 గంటల సమయంలో నిజామాబాద్ పోలీస్ హెడ్ క్వార్టర్ యందు ఏర్పాటు చేయబడినటువంటి ఓం గణేష్ మండలి వద్ద పూజా కార్యక్రమం నిర్వహించిన పూజా కార్యక్రమానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు పూజా కార్యక్రమం అనంతరం వినాయకుడిని నిమజ్జనానికి తరలించారు ఈ పూజా కార్యక్రమంలో నిజామాబాద్ ఆదనపు డీసీపీ (అడ్మిన్ ) జి. బస్వారెడ్డి, నిజామాబాద్ ఏసిపి రాజా వెంకట్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ మరియు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీ శ్రీనివాస్ , శేఖర్ బాబు , తిరుపతి , సతీష్ మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు



సత్యమేవ జయతే
ఆదివారం 07 సెప్టెంబర్ 2025

## పకృతి సంరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం: పి ప్రావీణ్య జిల్లా కలెక్టర్.

**తొగార్పల్లి ఉన్నత పాఠశాల లో మెగా వన మహోత్సవం లో మొక్కలు నాటిన కలెక్టర్ .పి**

**-పి ఎం శ్రీ స్పోర్ట్స్ మెటీరియల్ను విద్యార్థులు వినియోగించుకోవాలి.**

**-పరీక్షలకు ముందే అన్ని అంశాలపై విద్యార్థులు పట్టు సాధించాలి.**

**-పదవ తరగతి పరీక్షల్లో శాతం ఫలితాలు సాధించాలి.**



సత్యమేవ జయతే- తొగార్పల్లిపర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. శనివారం కొండాపూర్ మండలం తొగరపల్లి ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఆవరణలో మెగా వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు- వనమహోత్సవం కార్యక్రమం విద్యార్థులకు పర్యావరణ సంరక్షణపై అవగాహన కల్పిస్తుందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా మాట్లాడారు. పరీక్షలకు ముందుగానే అన్ని అంశాలపై విద్యార్థులు పట్టు సాధించి శత శాతం ఫలితాలు సాధించేలా పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. శత శాతం ఫలితాల సాధనకు విద్యార్థులకు సరైన మార్గదర్శనం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులది అన్నారు. తొగరపల్లి ఉన్నత పాఠశాలలో పీఎం శ్రీ కింద స్పోర్ట్స్ మెటీరియల్ కంప్యూటర్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని విద్యార్థులకు సూచించారు. కంప్యూటర్ పరిజ్ఞానంపై విద్యార్థులు పట్టు సాధించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇటీవల నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాలలో అమలవుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పథక కింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆర్వో ప్లాంట్ ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని, బీసీ బాలుర వసతి గృహాన్ని పరిశీలించారు వసతి గృహంలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని విద్యార్థులకు కాస్మెటిక్ చార్జీలు అందుకున్న తీరును పరిశీలించారు. విద్యార్థులకు సరఫరా ఐన బెడ్ షీట్లు , దుప్పట్ల ను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను చదివినయోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత విద్యావంతులుగా క్రమశిక్షణ పౌరులుగా రూపొందాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఫోకస్ ఇన్ రేబిస్ వైరస్





సత్యమేవ జయతే “రేబిస్ ) ఒక ప్రమాదకరమైన వైరస్ వ్యాధి. ఇది నరాల వ్యవస్థపై దాడి చేస్తుంది. ఒకసారి లక్షణాలు బయటపడితే దాదాపు ప్రాణాంతకమే. కుక్కలు , పిల్లులు, గబ్బిలాలు, అడవి జంతువులు కరవడం లేదా గోకడం ద్వారా ఈ వ్యాధి వ్యాపిస్తుంది.

రేబిస్ వైరస్ శరీరంలో కొన్ని వారాల నుంచి నెలల పాటు నిద్రాణంగా ఉండి, తర్వాత లక్షణాలు చూపిస్తుంది. అందుకే ముందుగా గుర్తించడం అత్యంత ముఖ్యం.

రేబిస్ ప్రారంభ 6 లక్షణాలు
కాటు ప్రదేశంలో దురద, నొప్పి
కాటు లేదా గీతల వద్ద తిమ్మిరి, సూదులతో గుచ్చినట్టు నొప్పి.
జ్వరం %డ% ఫ్లూ లాంటి లక్షణాలు
తలనొప్పి, అలసట, ఒళ్లు నొప్పులు %-% ఫ్లూ అనుకుని చాలామంది నిర్లక్ష్యం చేస్తారు.
మింగడంలో ఇబ్బంది, లాలాజలం ఎక్కువ
గొంతు కండరాలు పక్షవాతం చెంది నీళ్లు తాగడం కష్టమవుతుంది.
హైడ్రోఫోబియా (నీటి భయం)
నీటిని చూసినా, తాగాలనుకున్నా గొంతులో నొప్పి, భయం కలుగుతుంది.
గందరగోళం, ఆందోళన
మెదడుకు వైరస్ చేరినప్పుడు చిరాకు, మానసిక అస్థిరత, హింసాత్మక ప్రవర్తన.
కండరాల నొప్పులు, పక్షవాతం
మెడ, వెనుక భాగంలో నొప్పులు మొదలై పక్షవాతం వస్తుంది. చివరి దశలో ఇది ప్రాణాంతకం.
ఎలా రక్షించుకోవాలి?
జంతువు కరిస్తే గాయాన్ని వెంటనే నీరు, సబ్బుతో బాగా కడగాలి.
ఆలస్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించి వ్యాక్సిన్ వేయించుకోవాలి.
సమయానికి చికిత్స తీసుకుంటే రేబిస్ 100% నివారించవచ్చు.
గమనిక: ఇది కేవలం అవగాహన కోసం మాత్రమే. ఏ జంతువు కాటు లేదా గీతలు పడినా వెంటనే వైద్య సలహా తీసుకోవాలి.

## ఎలాంటి హంగూ ఆర్భాటం లేదు. ఎప్పుడూ ఉండే భద్రతా సిబ్బంది కూడా లేదు. ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు ఒక సామాన్యుడిలా వచ్చి భక్తుల మధ్య చేరిపోయి గణనాథుల నిమజ్జన కార్యక్రమాన్ని పరిశీలన....

సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా...

ట్రాఫిక్ మళ్లింపులు, క్లియరెన్స్ లేకుండా పరిమిత సంఖ్యలో వాహనాలతో సాదాసీదాగా నలుగురైదుగురు వ్యక్తిగత సిబ్బందితో ట్యాంక్ బండ్ వద్దకు వచ్చిన ముఖ్యమంత్రి గారు అక్కడ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. భక్తుల మధ్య చేరిపోయి ఏర్పాట్లు ఎలా ఉన్నాయని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గణపతి బొప్పా... మోరియా.. అంటూ పెద్ద ఎత్తున భక్తుల నినాదాలు మారుమోగుతున్న వేళ.. ముందస్తు సమాచారం లేకుండా సాదాసీదాగా అక్కడికి చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భాగ్యనగర్ ఉత్సవ సమితి వేదిక పైకి ఎక్కి అశేషంగా తరలివచ్చిన భక్తులకు అభివాదం చేశారు.

అదే క్రమంలో క్రేన్ నంబర్ 4 వద్దకు వెళ్లి నిమజ్జన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఉదయం నుంచే శోభాయాత్ర ప్రారంభమై ఒక్కొక్కటిగా గణపతులు ట్యాంక్‌బండ్ తరలుతుండగా, సాయంత్రానికి మహా గణపతి శోభాయాత్ర ఊపందుకుంది. ఆ సమయంలో ఒక సాధారణ వ్యక్తిలా ముఖ్యమంత్రి గారు ఆ మహా జనంలో కలిసిపోయి ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులతో కరచాలనం చేస్తూ ముందుకు నడిచారు.



హుస్సేన్‌సాగర్‌లో ఎన్టీఆర్ మార్గ్, ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్ (పీవీ మార్గ్) లో నిరాటంకంగా సాగుతున్న నిమజ్జన కార్యక్రమం ఏర్పాట్లలో పాల్గొన్న సిబ్బందిని అభినందించారు. నిమజ్జనాలు పూర్తయ్యే వరకు అదే స్ఫూర్తితో పని చేయాలని చెప్పారు..

## ప్రకృతి సంరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం: పి ప్రావీణ్య జిల్లా కలెక్టర్.



**-పి ఎం శ్రీ స్పోర్ట్స్ మెటీరియల్ను విద్యార్థులు వినియోగించుకోవాలి.**

**-పరీక్షలకు ముందే అన్ని అంశాలపై విద్యార్థులు పట్టు సాధించాలి.**

**-పదవ తరగతి పరీక్షల్లో శాతం ఫలితాలు సాధించాలి.**

సత్యమేవ జయతే- తొగార్పల్లిపర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. శనివారం కొండాపూర్ మండలం తొగరపల్లి ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఆవరణలో మెగా వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు- వనమహోత్సవం కార్యక్రమం విద్యార్థులకు పర్యావరణ సంరక్షణపై అవగాహన కల్పిస్తుందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా మాట్లాడారు. పరీక్షలకు ముందుగానే అన్ని అంశాలపై విద్యార్థులు పట్టు సాధించి శత శాతం ఫలితాలు సాధించేలా పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. శత శాతం ఫలితాల సాధనకు విద్యార్థులకు సరైన మార్గదర్శనం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులది అన్నారు. తొగరపల్లి ఉన్నత పాఠశాలలో పీఎం శ్రీ కింద స్పోర్ట్స్ మెటీరియల్ కంప్యూటర్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని విద్యార్థులకు సూచించారు. కంప్యూటర్ పరిజ్ఞానంపై విద్యార్థులు పట్టు సాధించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇటీవల నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాలలో అమలవుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పథక కింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆర్వో ప్లాంట్ ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని, బీసీ బాలుర వసతి గృహాన్ని పరిశీలించారు వసతి గృహంలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని విద్యార్థులకు కాస్మెటిక్ చార్జీలు అందుకున్న తీరును పరిశీలించారు. విద్యార్థులకు సరఫరా ఐన బెడ్ షీట్లు , దుప్పట్ల ను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను చదివినయోగం చేసుకొని విద్యార్థులు







ఉన్నత విద్యావంతులుగా క్రమశిక్షణ పౌరులుగా రూపొందాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తులకు అసౌకర్యం కలగకుండా నిమజ్జనం ఏర్పాట్లు: పి ప్రావిణ్య, జిల్లా

సత్యమేవ జయతే -సంగారెడ్డిసంగారెడ్డి మహబూబ్ సాగర్ చెరువు వద్ద వినాయక నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్. వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా ఉండేలా అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి . ప్రావిణ్య అన్నారు. శనివారం సాయంత్రం సంగారెడ్డి మహబూబ్ సాగర్ చెరువు వద్ద వినాయక నిమజ్జనానికి చేసిన ఏర్పాటులను కలెక్టర్ , సంగారెడ్డి ఆర్డిఓ రవీందర్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన అన్ని రకాల జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు తాగునీటి వసతి తో పాటు మహబూబ్ సాగర్ చెరువు కట్టపై విద్యుత్ దీపాలతో అలంకరించడంతోపాటు అవసరమైన భద్రత ఏర్పాటు వినాయక నిమజ్జనం స్థలంలో అవసరమైన క్రేన్లను ఏర్పాటు చేయడం, పడవలు,గజ ఈతగాళ్లు ను అందుబాటులో ఉంచడం, లాంటి కార్యక్రమాలను చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. అగ్నిమాపక శాఖ మత్స శాఖ ,పోలీస్ ,రెవిన్యూ, వైద్య ఆరోగ్య శాఖల సిబ్బంది



సమన్వయంతో వినాయక నిమజ్జనానికి కావాల్సిన అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నిమజ్జోత్సవం సందర్భంగా మెహబూబ్ సాగర్ చెరువు కట్టపై తాత్కాలికంగా పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు పర్యవేక్షణ లో వినాయక నిమజ్జనాలు జరిగేలా చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఐదవ రోజు నుండి ఏర్పాట్లు చేయడం జరిగింది. మండల కేంద్రాల్లో వున్న చెరువులు వద్ద, గ్రామీణ ప్రాంతాల్లో చెరువులవద్ద భద్రత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మహబూబ్ సాగర్ చెరువు కట్టపై తిరుగుతూ వినాయక నిమజ్జనానికి చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు చేపట్టినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ ల అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయుడి ఈ ఆలయాలను సందర్శిస్తే అన్ని దుఃఖాలు దూరం.. లిస్టులో తెలంగాణలోని దేవాలయం కూడా..







శ్రీరామబంటు అయిన అంజనేయుడు ఆభయాంజనేయుడిగా కూడా ప్రసిద్ధి. ఎందుకంటే భూతప్రేతాల నుంచి, కష్టాల చుట్టుముట్టినప్పుడు మనల్ని రక్షించగలడని పెద్దలు చెబుతుంటారు. ఇక దేశవ్యాప్తంగా ఉన్న హనుమంతుడి ప్రసిద్ధ దేవాలయాల్లో కొన్నింటికి ఓ ప్రత్యేకత ఉంది. ఆయా ఆలయాలను సందర్శిస్తే మన కష్టాలు, అన్ని రకాల దుఃఖాలు దూరమవుతాయని పెద్దల నమ్మకం. మరి ఆ దేవాలయాలేమిటో ఇప్పుడు చూద్దాం..

జఖు దేవాలయం, సిమ్లా: ప్రకృతి అందాల మధ్య ఉన్న ఈ హనుమాన్ దేవాలయానికి భారతదేశం నుంచే కాక విదేశీ భక్తులకు కూడా పెద్ద సంఖ్యలో వస్తుంటారు. జఖు పర్వతం పైన ఉన్న కారణంగా దీన్ని జఖు దేవాలయం అంటారు. లక్ష్మణుని కోసం సంజీవనిని తీసుకురావడానికి వెళుతున్నప్పుడు, యక్ష ఋషి తపస్సు చేస్తున్న ఈ ప్రదేశంలో హనుమంతుడు ఆగాడని చెబుతుంటారు.

జఖు దేవాలయం, సిమ్లా: ప్రకృతి అందాల మధ్య ఉన్న ఈ హనుమాన్ దేవాలయానికి భారతదేశం నుంచే కాక విదేశీ భక్తులకు కూడా పెద్ద సంఖ్యలో వస్తుంటారు. జఖు పర్వతం పైన ఉన్న కారణంగా దీన్ని జఖు దేవాలయం అంటారు. లక్ష్మణుని కోసం సంజీవనిని తీసుకురావడానికి వెళు తున్నప్పుడు, యక్ష ఋషి తపస్సు చేస్తున్న ఈ ప్రదేశంలో హనుమంతుడు ఆగాడని చెబుతుంటారు.

లాసర్ హనుమాన్ దేవాలయం, రాజస్థాన్: అంజనేయుడి ఈ ప్రసిద్ధ ఆలయాన్ని సలాసర్ బాలాజీ అని కూడా పిలుస్తారు. వాస్తవానికి ఈ ఆలయంలో ఉన్న హనుమంతుడి విగ్రహం గడ్డం, మీసాలతో ఉంటుంది. ఈ కారణంగా కూడా రాజస్థాన్‌లోని ఈ ఆలయం చాలా ప్రసిద్ధి చెందింది. హిందూ శాస్త్రాల ప్రకారం, ఈ బాలాజీ ఆలయానికి నిజమైన విశ్వాసం, స్పష్టమైన మనస్సుతో వచ్చిన భక్తులందరూ విజయాన్ని పొందుతారు.

సలాసర్ హనుమాన్ దేవాలయం, రాజస్థాన్: అంజనేయుడి ఈ ప్రసిద్ధ ఆలయాన్ని సలాసర్ బాలాజీ అని కూడా పిలుస్తారు. వాస్తవానికి ఈ ఆలయంలో ఉన్న హనుమంతుడి విగ్రహం గడ్డం, మీసాలతో ఉంటుంది. ఈ కారణంగా కూడా రాజస్థాన్‌లోని ఈ ఆలయం చాలా ప్రసిద్ధి చెందింది. హిందూ శాస్త్రాల ప్రకారం, ఈ బాలాజీ ఆలయానికి నిజమైన విశ్వాసం, స్పష్టమైన మనస్సుతో వచ్చిన భక్తులందరూ విజయాన్ని పొందుతారు.

బడే హనుమాన్ జీ, ప్రయాగ్‌రాజ్: 20 అడుగుల హనుమంతుడి విగ్రహం కలిగిన ఈ దేవాలయం ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో ఉంది. హనుమంతుడి ఈ విగ్రహ దర్శనం కోసం రోజూ పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారు.

బడే హనుమాన్ జీ, ప్రయాగ్‌రాజ్: 20 అడుగుల హనుమంతుడి విగ్రహం కలిగిన ఈ దేవాలయం ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో ఉంది. హనుమంతుడి ఈ విగ్రహ దర్శనం కోసం రోజూ పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారు.

హనుమాన్‌గఢీ, అయోధ్య: రామనగరి అయోధ్యలో ప్రస్తుతం రామ మందిరం నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇక్కడే రామభక్త హనుమంతుడి హనుమాన్‌గఢీ అనే ప్రసిద్ధ ఆలయం ఉంది. పౌరాణిక కథనాల ప్రకారం ఈ ఆలయాన్ని శ్రీరాముడు లంకకు తిరిగి వచ్చిన తర్వాత తన అత్యంత ప్రియమైన స్నేహితుడు హనుమాన్ జీకి అంకితమిస్తూ నిర్మించాడు. రావణుడిపై రాముడు గెలిచిన తర్వాత లంక నుంచి తెచ్చిన కొన్ని గుర్తులు ఇప్పటికీ ఈ ఆలయంలో ఉన్నాయి. ఇక ఈ దేవాలయాన్ని సందర్శిస్తే.. రాముడికి తోడు ఉన్నట్లుగానే హనుమంతుడు కూడా మీకు అండగా నిలుచుంటాడని ప్రతీతి.

హనుమాన్‌గఢీ, అయోధ్య: రామనగరి అయోధ్యలో ప్రస్తుతం రామ మందిరం నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇక్కడే రామభక్త హనుమంతుడి హనుమాన్‌గఢీ అనే ప్రసిద్ధ ఆలయం ఉంది. పౌరాణిక కథనాల ప్రకారం ఈ ఆలయాన్ని శ్రీరాముడు లంకకు తిరిగి వచ్చిన తర్వాత తన అత్యంత ప్రియమైన స్నేహితుడు హనుమాన్ జీకి అంకితమిస్తూ నిర్మించాడు. రావణుడిపై రాముడు గెలిచిన తర్వాత లంక నుంచి తెచ్చిన కొన్ని గుర్తులు ఇప్పటికీ ఈ ఆలయంలో ఉన్నాయి. ఇక ఈ దేవాలయాన్ని సందర్శిస్తే.. రాముడికి తోడు ఉన్నట్లుగానే హనుమంతుడు కూడా మీకు అండగా నిలుచుంటాడని ప్రతీతి.

ఖమ్మం హనుమాన్ ఆలయం, తెలంగాణ: తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో సతీసమేతంగా ఉన్న హనుమంతుడి ఆలయం ఉంది. దీని ప్రత్యేకత ఏమిటంటే.. హనుమంతుడు తన భార్య సువర్చలతో సహా ఉన్న చాలా కొద్ది ఆలయాల్లో ఇది కూడా ఒకటి. చాలా మంది హనుమంతుడు బ్రహ్మచారి అనుకుంటారు కానీ పురాణాల ప్రకారం సూర్యభగవానుడి కుమార్తె అయిన సువర్చలాదేవిని హనుమంతుడు వివాహమాడాడు.

ఖమ్మం హనుమాన్ ఆలయం, తెలంగాణ: తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో సతీసమేతంగా ఉన్న హనుమంతుడి ఆలయం ఉంది. దీని ప్రత్యేకత ఏమిటంటే.. హనుమంతుడు తన భార్య సువర్చలతో సహా ఉన్న చాలా కొద్ది ఆలయాల్లో ఇది కూడా ఒకటి. చాలా మంది హనుమంతుడు బ్రహ్మచారి అనుకుంటారు కానీ పురాణాల ప్రకారం సూర్యభగవానుడి కుమార్తె అయిన సువర్చలాదేవిని హనుమంతుడు వివాహమాడాడు.

## ఎంతకీ పెళ్లి కావడంలేదా? అక్కడికెళ్తే ఖాయం...



మహావిష్ణువు యొక్క 108 దివ్యదేశాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందిన నిత్య కళ్యాణ పెరుమాళ్ దేవాలయం తమిళనాడు రాష్ట్రంలోని కాంచీపురం జిల్లాలో తిరువిడంద్రై ప్రాంతంలో ఉంది. ఇందులో మహా విష్ణువు నిత్య కళ్యాణ పెరుమాల్‌గా, లక్ష్మీదేవి కోమలవల్లిగా పూజలందుకుంటున్నారు. ఈ దేవాలయాన్ని ఎక్కువగా పెళ్లి కోసం ఎదురుచూస్తున్న యువతీయువకులు సందర్శిస్తుంటారు. ఈ దేవాలయానికి 1000 ఏళ్ల చరిత్ర ఉంది. ఇక్కడ కళ్యాణ పూజ చేసిన అనతికాలంలోనే తప్పకుండా వివాహం నిశ్చయమవుతుందని ప్రగాఢ విశ్వాసం ఉంది. స్థల పురాణం ప్రకారం.. త్రేతా యుగంలో మేఘనాథుడి కుమారుడు బాలి తన రాజ్యాన్ని న్యాయంగా పాలిస్తూ ఉన్నప్పుడు, మాలి, మాల్యవన్, సుమాలి అనే రాక్షసులు దేవతలపై యుద్ధం చేయడంలో సహాయం కోరి అతని వద్దకు రాగా, సహాయాన్ని నిరాకరిస్తాడు. దీంతో రాక్షసులు ఓడిపోతారు. మళ్లీ యుద్ధం చేయడం కోసం రాక్షసులు బాలిని సహాయం అడగగా ఈసారి సహాయం చేయడానికి ఒప్పుకుని యుద్ధంలో రాక్షసులను గెలిపిస్తాడు, కానీ బ్రహ్మహత్యా దోషాన్ని మూటగట్టుకుంటాడు. ఆ దోష నివారణకై బాలి ఇక్కడికి వచ్చి తపస్సు చేయగా, మహా విష్ణువు మెచ్చి వరాహ రూపంలో దర్శనమిస్తాడు. మహర్షి కుని, తన కుమార్తెతో సహా స్వర్గానికి చేరుకోవాలనే కోరికతో నారాయణుడి కోసం తపస్సు చేస్తాడు. కానీ కునికి మాత్రమే స్వర్గలోక ప్రవేశం లభిస్తుంది, ఆమె కుమార్తె వెళ్లలేకపోతుంది. నారద మహర్షి ఆ యువతి దగ్గరికి వచ్చి నీకు ఇంకా పెళ్లి కానందున ఇలా జరిగిందని చెప్పగా, తనను వివాహమాడమని వేరే మునులను కోరుతుంది. ఒక కలవ మహర్షిని పెళ్లాడి, 360 మంది ఆడపిల్లలకు జన్మనిస్తుంది. తన కుమార్తెలను వివాహమాడమని ప్రార్థిస్తూ కలవ మహర్షి నారాయణుడి కోసం తపస్సు చేస్తాడు. కానీ నారాయణుడు ప్రత్యక్షం కాడు. ఒకరోజు దివ్యదేశ యాత్ర చేస్తున్నాని చెప్పి వారి వద్దకు ఒక యువకుడు వస్తాడు. అతను నారాయణుడంత అందంగా కనిపించడంతో ముగ్ధుడైన కలవ మహర్షి తన కుమార్తెలను పెళ్లి చేసుకోమని కోరతాడు. ఆ యువకుడు అంగీకరించి రోజుకు ఒకరిని చొప్పున 360 రోజుల పాటు 360 మందిని పెళ్లి చేసుకుంటాడు. చివరి రోజున, తాను మరెవరో కాదు వరాహ రూపంలో ఉన్న నారాయణుడని నిజం చెప్పి, 360 మంది భార్యలను కలిపి ఒక స్త్రీమూర్తిగా చేసి తన ఎడమ తొడపై కూర్చోబెట్టుకుంటాడు. ఏడాదిలో అన్నిరోజులు వివాహం జరిగినందున ఈయనకు నిత్య కళ్యాణ పెరుమాళ్ అనే పేరు వచ్చింది. పెళ్లి విషయంలో సమస్యలు ఎదుర్కొంటున్న యువతులు ఇక్కడ కొలువై ఉన్న కోమలవల్లి అమ్మవారిని దర్శించుకుని, ప్రార్థిస్తే వెంటనే వివాహం నిశ్చయమవుతుందనే నమ్మకం ఇక్కడి ప్రజలలో ఎక్కువగా ఉండటంతో ఎప్పుడూ ఈ దేవాలయం యువతులతో కళకళలాడుతుంటుంది. ఈ దేవాలయం ఉదయం 6 గంటల నుండి 12 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు తెరిచి ఉంటుంది. చెన్నై నుండి ఈసిఆర్, మహాబలిపురం వెళ్లే బస్సులన్నీ తిరువిడంద్రై మీదుగా వెళ్తాయి.



## 2025పూరి జగన్నాథ యాత్రకు వెళ్లాలని ప్లాన్ చేస్తున్నారా... అయితే ఇవి మరచిపోకండి...

2023 ప్రతి ఏటా ఆషాఢ మాసంలో శుక్ల పక్షంలో రెండో రోజున జగన్నాథ రథయాత్రను ఘనంగా నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది జూన్ 2025 నాడు పూరి జగన్నాథుని రథయాత్ర ప్రారంభం కానుంది. 2023 హిందూ దేవాలయాల్లో ఏదైనా ఊరేగింపు లేదా ఉత్సవాలు జరుగుతున్నాయంటే ప్రత్యేక ఉత్సవ మూర్తులు మనకు దర్శనమిస్తుంటాయి. మూలవిరాట్‌ను కదలించరు. కానీ పూరి జగన్నాథుని ఆలయంలో జగన్నాథుడిని ప్రతి సంవత్సరం ఒకసారి బయటికి తీసుకొచ్చి ఊరేగిస్తారు. అంతేకాదు.. ఇతర దేవాలయాల్లో ఊరేగింపు సేవలో ఏటా ఒకే రథాన్ని వాడతారు. అయితే ఈ ఆలయంలో ప్రతి సంవత్సరం జగన్నాథ స్వామితో పాటు బలభద్ర, సుభద్ర రథయాత్రలను కొత్త చెక్కతో రూపొందిస్తారు. దీని వెనుక ఎంతో చారిత్రక నేపథ్యం ఉంది. ఆషాఢ మాసంలో విధియ తిథి నాడు ప్రారంభమయ్యే 3 కిలోమీటర్ల దూరంలోని గండిచా ఆలయం వరకు కొనసాగుతుంది. కేవలం ఈ దూరం రథయాత్ర పూర్తయ్యేందుకు దాదాపు 12 గంటల సమయం పడుతుందంటే ఎంత మంది భక్తులు తరలివస్తారో ఊహించుకోండి. ఈ ఉత్సవం మొత్తం 12 రోజుల పాటు జరుగుతుంది. ఇదిలా ఉండగా మరి కొన్నిరోజుల్లో ఛార్‌ధామ్‌లో ఒకటైన పూరిలో జగన్నాథుని రథయాత్ర ప్రారంభమవుతుంది. ఈ రథయాత్రలో పాల్గొనేందుకు దేశ నలుమూలల నుంచి భక్తులు లక్షలాది సంఖ్యలో తరలివస్తారు. ఈ యాత్ర కన్నయ్య తన సోదరుడైన బలరాముడు, సోదరి సుభద్రతో కలిసి కొత్త చెక్కతో చేసిన రథంపై పురవీధుల్లో విహరిస్తాడు. ఈ నేపథ్యంలో మీరు కూడా జగన్నాథుని రథయాత్రలో పాల్గొనాలనుకుంటే... ప్రయాణంతో పాటు కొన్ని విషయాలను కచ్చితంగా దృష్టిలో ఉంచుకోవాలి. ఆ విశేషాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం...పూరి జగన్నాథుని రథయాత్ర సమయంలో దేవాలయ పరిసర ప్రాంతాల చుట్టూ ఉండే లాడ్జిలు, హెూటల్ రూమ్స్ అన్నీ భక్తులతో నిండిపోతాయి. దీంతో వసతి గదుల కోసం మీరు ఇబ్బంది పడాల్సి వస్తుంది. అందుకే పూరి నగరానికి బయలుదేరడానికి ముందే ఆన్‌లైనులో మీ బడ్జెట్‌కు తగ్గట్టు ఉండే రూమ్స్‌ను బుక్ చేసుకోండి. ఎక్కడ మంచిగా ఉన్నాయో.. వేటికి మంచి రేటింగ్ ఉంది.. రివ్యూలు కూడా సరైనవేనా కాదా అన్ని వివరాలను ముందే చూసుకోండి. ఒకవేళ ఇవి అందుబాటులో లేకపోతే ముందుగానే పూరి నగరానికి చేరుకుని అక్కడ ఉండే ధర్మశాల లేదా ఆశ్రమంలో బస చేయడానికి ఏర్పాట్లను చేసుకోండి.పూరి యాత్రలో పాల్గొనేందుకు చిన్నారులు, యువత కంటే పెద్ద వయసు ఉన్న వారు ఎక్కువ ఆసక్తి చూపుతారు. అందుకే రథయాత్రకు వెళ్లే వారు తమ పెద్దల వయసును దృష్టిలో ఉంచుకుని వారికి సరిపడా దుస్తులు, మెడిసిన్‌ను అన్నింటినీ మీ బ్యాగులో ప్యాక్ చేసుకోండి.

## దేవుళ్లకు నైవేద్యం సమర్పించే వేళ ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ పొరపాట్లు చేయకండి...





మనలో దేవుళ్లకు పూజ చేసే సమయంలో నైవేద్యం సమర్పించడం అనేది ఎప్పటినుంచో ఆనవాయితీగా వస్తోంది. అయితే దేవుళ్లకు నైవేద్యం పెట్టి పూజలు చేసినంత మాత్రాన ఎలాంటి ఫలితం లభించదని పండితులు చెబుతున్నారు. ప్రసాదం సమర్పించేటప్పుడు కొన్ని నియమాలు కచ్చితంగా పాటించాలట. ఆ విశేషాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం...

అమెజాన్‌లో ఎయిర్ కండీషనర్ల ప్రారంభ ధర రూ. 24,999/-

మాత్రమే! మనలో భగవంతుడిని నమ్మే వారంతా భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తారు. ఇలా పూజలు చేసే సమయంలో పూజా గదిని లేదా దేవాలయాన్ని శుభ్రం చేయడం దగ్గర్నుంచి నైవేద్యం సమర్పించేంత వరకు ప్రతి ఒక్క పనినీ పద్ధతి ప్రకారమే చేయాలి. ఎందుకంటే దేవుళ్లు ఉండే ప్రదేశాలను పరమ పవిత్రంగా భావిస్తారు. ఇదిలా ఉండగా.. మనలో ఇల్లు ఉండే ప్రతి ఒక్కరికీ పూజ గది ఉంటుంది. అందులో ఉండే దేవుళ్ల విగ్రహాలు లేదా ఫోటోలను పూజించే సమయంలో తాజా పువ్వులు, నైవేద్యం సమర్పించాలి. ఇలా చేయడం వల్ల తమ కుటుంబ జీవితంలో సంతోషం, ఐశ్వర్యం లభిస్తుందని చాలా మంది నమ్ముతారు. ఈ నేపథ్యంలో భగవంతునికి రకరకాల ఆహారాన్ని సమర్పిస్తారు. అయితే కొందరు వ్యక్తులు నైవేద్యాలు సమర్పించేటప్పుడు తెలియక కొన్ని తప్పులు చేస్తుంటారు. ఆ సమయంలో దేవుళ్లకు కోపం రావచ్చు. ఈ సందర్భంగా దేవుళ్లకు నైవేద్యం ఎలా సమర్పించాలి.. అసలు ప్రసాదాన్ని సమర్పించేటప్పుడు ఎలాంటి పనులు చేయకూడదు.. దేవుళ్లకు నైవేద్యం సమర్పించే సమయంలో ఎలాంటి విషయాలపై శ్రద్ధ వహించాలనే విషయాల గురించి ఇప్పుడే తెలుసుకోండి..

సాత్విక ఆహారమే..

సాత్విక ఆహారమే..హిందూ సంప్రదాయం ప్రకారం, దేవుళ్లందరికీ ఎల్లప్పుడూ సాత్విక ఆహారమే సమర్పించాలి. ముఖ్యంగా తీపి పదార్థాలను ఎక్కువగా నైవేద్యంగా సమర్పించాలి. ఇలా చేయకపోతే దేవుళ్లకు కోపం వస్తుందని చాలా మంది నమ్ముతారు. అందుకే దేవుళ్లకు నైవేద్యం పెట్టే ముందు తప్పనిసరిగా కొన్ని నియమాలు పాటించాలి.

ఈ పాత్రల్లోనే నైవేద్యం సమర్పించాలి..!

హిందూ పురాణాల ప్రకారం, దేవుళ్లకు ఎల్లప్పుడూ వెండి, ఇత్తడి, బంగారం లేదా మట్టి పాత్రలలో నైవేద్యం సమర్పించాలి. ఇలా కాకుండా మీరు ప్లాస్టిక్ పాత్రల్లో నైవేద్యాలు సమర్పిస్తే అశుభ ఫలితాలొచ్చే అవకాశం ఉంటుంది. ఇది దేవునికి ఆగ్రహం కూడా తెప్పిస్తుందని పండితులు చెబుతారు. అంతేకాదు అల్యూమినియం, ఐరన్, స్టీల్ పాత్రలలో కూడా దేవుళ్లకు నైవేద్యం సమర్పించకూడదని గుర్తుంచుకోండి.

నైవేద్యాలలో ఇవి వాడకండి..మీరు దేవుళ్లకు సమర్పించే నైవేద్యం తయారు చేయడానికి ముందు అన్ని వస్తువులను(కూరగాయలు, పండ్లు) పరిశుభ్రంగా ఉంచుకోవాలి. భగవంతుడికి హెూటళ్ల నుంచి ఇతర ప్రాంతాల నుంచి నైవేద్యాలు సమర్పించకూడదు. అలాగే దేవుళ్లకు నైవేద్యం తయారు చేసే వేళ ఉల్లిపాయలు, వెల్లుల్లి వంటి ఆహారాన్ని వాడరాదు.

దేవుడి దగ్గరే ఉంచకండి..మనలో చాలా మంది దేవుడికి నైవేద్యం సమర్పించాక ఆ ప్రసాదాన్ని అక్కడే వదిలేస్తుంటారు. కానీ అలా ఎప్పటికీ చేయకూడదు. మీరు దేవుడికి సమర్పించిన నైవేద్యాన్ని కాసేపు భగవంతుడి దగ్గరే ఉంచుకుని, దాన్ని బయటకు తీసి కుటుంబంలో అందరికీ ప్రసాదంగా పంచేయాలి. ఎందుకంటే దేవుడి దగ్గర నైవేద్యాన్ని ఎక్కువ సమయం ఉంచడం వల్ల ప్రతికూల శక్తులు ప్రవేశించే అవకాశం ఉంది.

లక్ష్మీదేవికి పాల పదార్థాలు..

శాస్త్రాల ప్రకారం, లక్ష్మీదేవికి పాలతో చేసిన పదార్థాలను లేదా తెల్లని రంగులో ఉండే తీపి పదార్థాలను నైవేద్యంగా సమర్పించడం వల్ల శుభ ఫలితాలొస్తాయని పండితులు చెబుతున్నారు. అమ్మవారికి తెల్లని ఆహార పదార్థాలు నైవేద్యంగా సమర్పించడం వల్ల ఐశ్వర్యానికి లోటు అనేదే ఉండదట. అలాగే లక్ష్మీదేవికి కుంకుమ పువ్వు సమర్పించాలి.

శివయ్యకు తీపి పదార్థాలు సమర్పించొద్దు..

ఈశ్వరుడికి నైవేద్యం సమర్పించే ముందు ఈ తప్పులు చేయకండి. పరమేశ్వరుడికి ఎప్పటికీ తీపి పదార్థాలను సమర్పించకూడదనే విషయాలను గుర్తుంచుకోండి. ఈశ్వరుడికి దతుర, బిల్వ పత్రాలు, పాలు, పెరుగు, తేనే, నెయ్యి వంటి వాటిని ఎక్కువగా సమర్పించాలి.

సత్యమేవ జయతే

ఆదివారం 07 సెప్టెంబర్ 2025

# టమాట సాగుకు అనువైన రకాలు

సంవత్సరం పొడువునా అన్ని ఋతువుల్లోనూ సాగుచేయవచ్చు. అధిక ఉష్ణోగ్రత, ఎక్కువ వర్షపాతం మరియు వడగాల్పుల వల్ల మొక్కల పెరుగుదల తక్కువగా ఉంటుంది. అంతేకాకుండా అధిక ఉష్ణోగ్రతను తట్టుకునే రకాలు అందుబాటులో లేకపోవటం, చీడపీడల ఉధృతి కూడా అధికంగా ఉండటం వలన రైతులకు ఆశించిన స్థాయిలో దిగుబడులు రాకపోవటమే కాకుండా పెట్టుబడి వ్యయం అధికమవుతుంది. కావున రైతులు విత్తన ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకొని సాగుకు అనువైన రకాలు ఎంచుకోవడం వలన మంచి రాబడి మరియు అధిక దిగుబడులను పొందవచ్చును.

**సాగుకు అనువైన రకాలు:**

పూసా రూబీ: ఈ రకం నాటిన 60-65 రోజులకే కోతకు వస్తుంది. పండ్ల పరిమాణం మధ్యస్థంగా వుండి లోతైన గాళ్ళు కలిగివుంటాయి. దీని మొత్తం పంటకాలం 130-135 రోజులు. మరియు ఇది ఎకరాకు 12 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

పూసా ఎర్లీడ్వార్ఫ్: దీని పంట కాలం 120-130 రోజుల్లో పూర్తవుతుంది. మరియు నాటిన 60 రోజుల లోపే కాపునిస్తుంది. పండ్ల పరిమాణం పూసారూబీ కన్న పెద్దగా వుండి తేలికపాటి ఎరుపు రంగు కల్గి ఉంటుంది. వర్షాకాలం మరియు వేసవిలో ముందుగా నాటుకొనేందుకు అనుకూలం. దిగుబడి ఎకరాకు 12 టన్నులు వరకు వస్తుంది.

పి.కె.యం.-1 : ఈ రకం అన్ని కాలాలలో సాగుచేయడానికి అనుకూలంగా ఉంటుంది. మొక్కలు చిన్నవిగా ఉండుట వలన ఎకరానికి ఎక్కువ మొక్కలు నాటవచ్చును. దీని కాలపరిమితి 130-135 రోజులు. ఇది ఎకరాకు 10-12 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

మారుతమ్: పండ్లు గుండ్రంగా, మధ్యస్థంగా వుంటాయి. ఇది వేసవి కాలానికి అనుకూలమైన రకం. పంటకాలం 135-140 రోజులు. ఎకరానికి 12-14 టన్నుల దిగుబడినిస్తుంది.

అర్క వికాస్: ఈ రకం వేసవి పంటకు అనుకూలం. పండ్ల పరిమాణం పెద్దగా, గుండ్రంగా చదునుగా ఉంటుంది. ఇది తాజా కాయకూరగా వాడుటకు అనుకూలమైనది. దీని పంటకాలం 105-110 రోజుల వరకు ఉంటుంది. మరియు ఎకరానికి 14.5-16 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

అర్క సౌరభ్ : పండ్ల పరిమాణం పెద్దగా, గుండ్రంగా ఉంటుంది. ప్రాసెసింగ్ కు మరియు కాయగూరగా అనుకూలం. దీని పంటకాలం 105-110 రోజులు. ఎకరానికి 14 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

పూసా హైబ్రిడ్ 4 బీ ఈ రకం నులిపురుగులను తట్టుకునే శక్తి కలిగి ఎకరాకు 10 నుండి 14 టన్నుల దిగుబడినిస్తుంది.

పూసా సదా బహార్ బీ ఈ రకం 8 డిగ్రీల సెల్సియస్ నుండి 30 డిగ్రీల సెల్సియస్ వరకు ఉన్న వాతావరణంలో పెరగటానికి అనుకూలంగా ఉంటుంది. ఎకరానికి 10 నుండి 14 టన్నుల వరకు దిగుబడినిస్తుంది.

అర్క మేఘాలి: ఇది వర్షాధార పంటగా వేయటానికి అనుకూలమైన రకం. మొత్తం పంటకాలం 130 రోజుల్లో పూర్తవుతుంది. ఎకరానికి 7-8 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

అర్క అలోక్: ఈ రకం వడలు తెగులును తట్టుకునే శక్తి కలిగి వుంటుంది. తాజా కూరగాయగా అనుకూలం. ఎకరానికి 18 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

అర్క రక్షక్: ఇది ఆకుముడత వైరస్, ఆకుమాడు తెగులు, మరియు వడల తెగులును తట్టుకునే శక్తి కలిగిన ఉత్తమమైన రకం. పండ్లు లోతైన ఎరుపు రంగు కలిగి మధ్యస్థంగా వుంటాయి. పంటకాలం 140 రోజుల వరకు ఉంటుంది. ఎకరానికి 30 టన్నుల వరకు దిగుబడిని ఇస్తుంది.

వేసవి పంటకు అనుకూలమైన రకాలు : మారుతమ్, పికెయమ్-1, అర్క వికాస్, అర్క సౌరభ్.



సంకర జాతి రకాలు : అర్క రక్షక్, అర్క సామ్రాట్, అర్క వర్ధన్, అర్క విశాల్, అర్క అభేద్, రూపాలి, రష్మి, నవీన్, మీనాక్షి, అవినాష్-2, బిఎస్ఎస్-20, అన్నపూర్ణ, యుఎస్-618, సిరి, లక్ష్మి, యు.ఎస్.-440, అభిలాష్, శుభం, ప్రభవ్. ప్రాసెసింగ్ కి అనుకూలమైన రకాలు: అర్క రక్షక్, అర్క రోషిణి, అర్క రేష్మి, అభినవ్.

తీగరకాలబీ అర్క సౌరబ్, ఆర్క వికాస్, పూసా రూబీ, పూసా ఉపహల్, పంత్ మహల్, పూసా దివ్య ఇవి తీగరకాలు.

పొదరకాలు బీ పూసా ఎర్లీ డ్వార్ఫ్, పూసా గ్రారావ్, పూసా సాదబాహర్, రత్న రూపాలు, అవినాష్ 2, కో3, హిస్సార్ లలిమ, రజని, రోమా మొదలైనవి పొద రకాలు.

# విదేశీ కూరగాయల సాగుతో కోటీశ్వరులు అయ్యే అవకాశం.!



పస్తుతం దేశీయంగా పండించే కూరగాయలను మనం వాడుతూ ఉంటాం అయితే ఇప్పుడు చెప్పుకునే కూరగాయలు మాత్రం విదేశీ పంటలుగా చెప్పవచ్చు. వీటి ప్రత్యేకత పరిశీలిస్తే వీటికి దిగుబడి రేటు చాలా ఎక్కువగా ఉంటుంది. కిలో సుమారు 1200 నుంచి 1500 రూపాయలు వరకు మార్కెట్ ఉంటున్నట్టు తెలుస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో చిన్న సన్నకారు రైతులు రెండు మూడు ఎకరాల్లో సాగు చేస్తే అనతి కాలంలోనే లక్షాధికారులు అయ్యే అవకాశాలు ఉంటాయి. భారతదేశంలోని రైతులు ఇప్పుడు ఉద్యానశాఖ పంటలపై ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. దీంతో రైతుల ఆదాయం పెరిగింది. రైతులు అత్యధికంగా కూరగాయలు సాగు చేస్తున్నారు. దీంతో దేశంలో చాలా మంది రైతులు కూరగాయలు అమ్ముకుని కోటీశ్వరులుగా మారారు. ఇటీవలి కాలంలో ద్రవ్యోల్బణం పెరగడంతో మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ , కర్ణాటక రాష్ట్రాల్లో చాలా మంది రైతులు టమోటాలు అమ్మి కోట్లాది రూపాయలు ఆర్జించారు.

**ఆస్పరాగస్ సాగు**

విదేశీ పంటల్లో దీనిని కూరగాయలుగా వినియోగించుకుంటూ ఉంటారు. బహిరంగ మార్కెట్లో వీటి ధర కిలో 1500 వరకు ఉంటుంది. సాధారణ మధ్యతరగతి వారు కాకుండా ధనవంతులు మాత్రమే వీటిని తినే అవకాశం ఉంది. వీటి ద్వారా మనిషి ఆరోగ్యం పెరుగుతుందని అనేక వ్యాధుల నుంచి ఉపశమనం కలుగుతుందని వైద్యులు చెబుతున్నారు. బోకు టీ కూడా విదేశీ కూరగాయ దీరు సాగు భారతలో ప్రారంభమైంది ఒక బుక్ 120 రూపాయల నుంచి ఉంటుంది దీనిని పది ఎకరాల్లో వ్యవసాయంగా ఎంచుకుంటే రెండు మూడేళ్ల కోటీశ్వరులు అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి

టమాటాలో ఓరకమైన పంటగా గుర్తింపు ఉంది. దీని సైజు మాత్రం టమాటా అంత ఉండదు. కానీ కొద్ది చిన్నగా ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు. వీటిధర సాధారణ టమాటాలతో పోలిస్తే చాలా ఎక్కువగా ఉంటుంది. 400 నుంచి 500 రూపాయలు ధర ఉంటుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. దీనిని సాగు చేస్తే రైతు రాజుగా మారిపోతాడు అనడంలో సందేహం లేదు. దీని సాగులో మాత్రం మెలకువలతో పాటు జాగ్రత్తలు కూడా తీసుకోవాల్సి ఉంది. వీటిని వ్యవసాయంగా ఎంచుకునేటప్పుడు పలువురు నిపుణుల సహాయ సహకారాలు సూచనలు తీసుకోవడం చాలా ఉత్తమం. పంట దిగుబడిని బట్టి అంత ఆదాయం వస్తుందని సందేహం లేదు.

# కంజు పిట్టల పెంపకంలో ఆదాయం.!



కంజు పిట్టలనే పరిఘ పక్షులు అని అంటారు. అవి చూడటానికి చిన్నవిగా, మన పిచ్చుకల మాదిరిగా, కొంచెం పెద్దగా ఉండి కరెంటు తీగల మీద అలా తారస పడుతూ ఉంటాయి. అవి అడవి జాతికి చెందినవి. పెడ్డులో పెంచుకోవడానికి జపనీస్ క్వయిల్ అనువైన రకం. ఈజపనీస్ క్వయిల్ ను మాంసం గుడ్లు ఉత్పాదన కోసం పెంచుకోవచ్చు. మిగతా కోళ్ల రకాలతో పోలిస్తే కంజు పిట్టలకు వ్యాధి నిరోధకత చాలా ఎక్కువ. ఎటువంటి టీకాలు అవసరం లేదు.ఈపిట్టలు 5 వారాల వయస్సుకే మాంసం కోసం అమ్ముకోవచ్చు. మరల ఆరో వారం నుంచి గుడ్డు పెట్టడం మొదలు పెడుతాయి. ఐదు వారాల వయస్సులో ఇవి 100-200 గ్రా వరకు బరువు తూగుతాయి. వీటి మాంసంలో మాంసకృత్తులు మిగతా కోళ్ల మాంసం కంటే అధిక మోతాదులో లభిస్తాయి. దేశంలోని మొత్తం కోళ్ల సంఖ్యలో 1.8 శాతం కంజు పిట్టలున్నాయి. మారిన ఆహారపు అలవాట్లు పెరిగిన తలసరి ఆదాయం కలిగిన అవగాహన వల్ల నేడు రైతులు ప్రత్యామ్నాయ కోళ్ల పట్ల మక్కువ చూపిస్తున్నారు. అటువంటివాటిలో కంజు పిట్టల పెంపకం ఒకటి. కంజు పిట్టల ఉదర భాగం బూడిద రంగు కలిగి శరీరం మొత్తం ముదురు నుంచి లేత గోధుమ రంగులో ఉంటుంది. బయట మార్కెట్లో పిల్లలు లభ్యం అవుతాయి. పిల్లలు ఏడు తొమ్మిది గ్రాముల బరువు ఉండి సున్నితంగా ఉంటాయి. వీటికి మొదటి వారంలో 95, 99 ఫారన్ హిట్ వరకు వేడిని అందించాలి. మొదటి వారంలో తీసుకునే జాగ్రత్తలు దాదాపు ఫారన్ హిట్ కోడి పిల్లల బ్రూడింగ్ మాదిరిగానే చేసుకోవాలి కాకపోతే కంజు పిట్టలు చిన్నపాటి శరీరం వలన వాటికి మామూలు ఇతర కోడి పిల్లల కంటే అధిక ఉష్ణోగ్రతను అందించాలి.ఒక బ్రీడర్ 100- 150 అంగుళాలు వెడల్పుగా ఉంటే దానిలో 250- 300 వరకు పిల్లలను ఉండవచ్చు. మొదటివారం తర్వాత నుంచి ఉష్ణోగ్రతను ఐదు ఫారెన్ హిట్ చొప్పున తగ్గిస్తూ అది 70- 75 ఫారం హిట్ వచ్చేవరకు బ్రీడింగ్ చేయాలి. దాదాపు మూడు వారాల వయసు వచ్చేసరికి ఈకలు బాగా పెరిగిన తరువాత మగ ఆడ కంజులను వేరు చేయవచ్చు. సాధారణంగా ఆడపక్షులు ఉదర భాగంలో ఉండే ఈకల పైన నల్లటి మచ్చలు ఉండి మగవాటి కంటే అధిక బరువు తూగుతాయి. మగ పక్షులు ఉదర భాగం గోధుమ వర్ణంలో ఉంటుందికంజు పిట్టలు ఆరో వారం నుంచి గుడ్లు పెట్టడం మొదలుపెడతాయి. అవి 13 -14 వారాలు వచ్చేసరికి గుడ్లు ఉత్పత్తి 90-95 శాతానికి చేరుతోంది. ఏడాదికి దాదాపు 250 270 గుడ్లను ఉత్పత్తి చేస్తాయి. గుడ్లు 10 12 గ్రాముల బరువు ఉండి, పెంకు కొంచెం నల్లని మచ్చలతో ఉంటుంది. పోషణ పరంగా కోడిగుడ్డు కంటే రెండు శాతం అధిక మాంసకృతులు ఇందులో లభ్యమవుతాయి.

కంజు పిట్టలకు, మిగతా కోళ్ల కంటే కొంచెం అధిక మోతాదులో మాంసకృతుల అవసరం. బయట మార్కెట్లో ప్రత్యేకంగా కంజు పిట్టలు దాణా లభిస్తే దొరికిన దాణాకి కొద్ది మోతాదుల అవసరం మేరకు సోయా చెక్కని కలిపి వాడుకోవాలి. సాధారణంగా కంజులు మొదట అయిదు వారాల వయసు వరకు 500-600 గ్రాముల వరకు దాణా తింటాయి. గుడ్లు పెట్టే దశలో దాదాపు రోజుకు సగటు 25 గ్రాములు దాణా అవసరం.

# పంటల నేల సారాన్ని పెంచుతున్న బయోచార్.!

ప్రస్తుతం నూతన సాంకేతిక పరిజ్ఞానంలో భాగంగా అనేక రకాల కలుపు మందులు, సస్యరక్షణ మందులు విచక్షణ రహితంగా చల్లడం వల్ల పర్యావరణం కలుషితం అవుతోంది. ఈవిషపూరిత రసాయనాలు మట్టిలో కలిసిపోయి నేల నిస్సారం అవుతుంది. రసాయన మందులు పంటలపై చల్లినప్పుడు కొంతవరకే పురుగులు, తెగుళ్లు, కలుపు నివారణకు ఉపయోగపడి, మిగిలినవి నేలలో గాలిలో నీటిలో కలిసి మానవాళి ఆరోగ్యం పై ప్రభావం చూపుతున్నాయి.ఈనేపథ్యంలో ప్రకృతి వ్యవసాయం లేదా సేంద్రీయ మార్గంపై మనం దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సేంద్రియ పద్ధతులు పాటించి వ్యవసాయం చేసినట్లయితే నేలను మట్టిని సుసంపన్నం చేసుకొని వాటిని సంరక్షించి భావితరాలకు అందించవచ్చు. ప్రకృతి వ్యవసాయం అంటే జీవామృతం ఘనజీవామృతం పంచగావ్య వంటి మాత్రమే కాదు. ప్రకృతి నుంచి లభించే వ్యవసాయ వ్యర్థాలను సేంద్రియ పద్ధతుల్లో పోషకాలు అందిచేలా మార్చుకోవచ్చు, నేలలో ఉండే సూక్ష్మ స్థూల పోషకాలను మొక్కకు సరఫరా చేయడంలో నేలకు అవసరమైన మేలు చేసే సూక్ష్మజీవుల పెంపుదలలో వేస్ట్ టు వెల్త్ లో భాగంగా మనం బయోచార్ ను ఉపయోగించి నేలను సంరక్షించుకోవచ్చు. బయోచార్ అనేది అనేక వ్యవసాయ ప్రక్రియలో ఉపయోగించే బొగ్గు వంటి పదార్థం. దీనిని వ్యవసాయ వ్యర్థాల నుంచి బొగ్గును తయారు చేసుకొని తిరిగి మళ్లీ పొలంలో వెదజల్లే కోవాలి. తక్కువ ఖర్చుతో భూసారని పెంచుకోవడానికి ఇది ఒక మార్గం. బయోచార్ ను పంట భూములకు అందించడం వల్ల ఎక్కువ పోషకాలను మట్టిలోనే ఉంచి భూగర్భ జలాల కాలుష్యాన్ని తగ్గిస్తుంది. అధిక కార్బన్ కలిగిన ఘనవ్యర్థాలను ఉపయోగించి తయారు చేసుకున్న బయోచార్ ఉత్తమ బల్కింగ్ ఏజెంట్ గా ఉపయోగపడుతోంది ఇది పశువుల ఎరువు లో ఉండే నైట్రస్ ఆక్సైడ్ ఉద్గారాలను తగ్గించడంలో సహాయపడుతుంది. బయోచార్ ను వాణిజ్యపరంగా ఆధునిక పద్ధతుల ద్వారా తయారు చేస్తున్నారు. బయోచార్ ను నీడ కలిగిన ప్రదేశంలో మాత్రమే నిల్వ చేసుకోవాలి. పొలంలో తేమ ఉన్నప్పుడు మాత్రమే పంటకు అందించాలి. బయోచారును మన దేశంలో కొన్ని ప్రైవేటు కంపెనీలు తయారు చేస్తున్నాయి. బయోచార్ తో పాటు కొన్ని రకాల ఉత్పత్తులు అయినా వర్మి కంపోస్ట్ బయోచార్ ఎరువులు వంటివి తయారు చేస్తున్నారు. వీటి ధర ఎక్కువగా ఉండటం వల్ల పంటల ఉత్పత్తి ఖర్చు కూడా పెరుగుతుంది. అందువల్ల రైతులు తమ పొలంలోనే వ్యర్థాలను బయోచార్ ను తయారు చేసుకోవాలి. దీనిని ఒక కిలో నుండి రెండు కిలోల వరకు పండ్ల మొక్కలకు అందించవచ్చు. రెండు నుంచి నాలుగు టన్నుల బయోచార్ ఎరువుగా ఒక ఎకరాకు అందించవచ్చు.



నేలలు:- ఈ పంటను ఎర్రనేలలు, నీరు ఇంకే మరియు నీరు పోయే వసతి గల నల్లరేగడి నేలల్లో సాగు చేసుకోవచ్చు . చౌడు నేలలు ఈ పంట సాగుకు అనుకూలం కావు .

విత్తన మోతాదు:- ఎకరానికి 1-1.5 కిలోలు , విత్తేటప్పుడు విత్తనం మరియు సన్నని ఇసుక 1:3 నిష్పత్తిలో కలిపి విత్తుకోవాలి

విత్తే పద్ధతి:- ఈ పంటను నేరుగా వెదజల్లె పద్ధతిలో విత్తుకోవచ్చు లేదా నారుమడి తయారు చేసుకొని 21 -25 రోజుల మొక్కలను నాటవచ్చు. వరుసల మధ్య 45 సె.మీ ,మొక్కల మధ్య 20 సె.మీ దూరం పాటించాలి .

ఎరువులు:- ఎకరానికి 50 కిలోల నత్రజని , 20 కిలోల భాస్వరం మరియు 20 కిలోల పొటాషియం ఇచ్చే ఎరువులను వెయ్యాలి. నత్రజని ఎరువు సగం మోతాదు విత్తేటప్పుడు ,మిగతా సగం 35 - 40 రోజుల దశలో వెయ్యాలి.

నీటి యాజమాన్యం:- క్వినోవా సాగుకు 350 -400 మి.మీ నీరు అవసరం అవుతుంది. కావున పంటకాలంలో నేలను బట్టి 4 % 5 తడులు ఇవ్వాలి. పూత దశలో గింజ కట్టే దశలో నీటి ఎద్దడికి గురికాకుండా చూసుకోవాలి.

సస్య రక్షణ :- ఆకు తొలిచే పురుగు మరియు పూత దశలో రెల్ల రాల్చే పురుగు ఆశిస్తే మోనో క్రోటోఫాస్ 2.0 మీ.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. రసం పీల్చు పురుగులు ఆకులపైన, కాడల పైన ఉధృతి ఎక్కువైతే,డైమిదోమేట్ 2.0 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి.

పంట కోత %ఒ% నూర్పిడి:- ప్రాంతాన్ని బట్టి క్వినోవా రకాలు 80 - 120 రోజుల్లో కోతకు వస్తాయి. కోత సమయానికి మొక్కలు ఆకులు ఎండి పొలంలోనే రాలిపోతాయి.ఆ తర్వాత పంటను కోసి నూర్పిడి చేసుకొని గింజలు వేరు చేసుకోవాలి. విత్తనాల పై పొరను తొలగించుకోవడానికి ప్రత్యేక యంత్రాలు అందుబాటులో ఉన్నాయి. ఎకరానికి సుమారుగా 6 - 8 క్వింటాళ్ళ దిగుబడి నమోదు కాబడినది. మార్కెటింగ్ కొరకు వ్యాపారులను సంప్రదించి ఒప్పందం ఉన్నచో ఈ పంటసాగు లాభదాయకం.

# క్వినోవా సాగులో మెళకువలు



క్వినోవా ఒక మంచి పోషక విలువలు కలిగిన ఆహార పంట . ప్రస్తుతం పాశ్చత్య దేశాలలో క్వినోవాకు ఒక ముఖ్య ఆహారంగా మంచి గిరాకి ఉన్న పంట. ఈ పంటలో 14 -18 % మాంసకృత్తులు, లైసిన్ మరియు మిధియోనైన్ అనబడే అరుదైన అమైనో ఆమ్లాలు ,విటమిన్లు బి %ఒ% ఇ, సూక్ష్మపోషకాలైన ఇనుము , కాల్షియం,మెగ్నీషియం మరియు పీచు పదార్థం కలవు. క్వినోవా వెడల్పాటి ఆకులు గల ఏక వార్షిక ఆహార పంట. ఈ పంట సుమారు 1 %--% 1.5 మీ.ఎత్తు పెరుగుతుంది.

క్వినోవాను ప్రధానంగా విత్తనం కొరకు సాగుచేస్తారు. వీటి విత్తనాల్లో మంచి పోషక విలువలు ఉన్నప్పటికి ,విత్తన పై పొరలో "సాపోనిన్లు " ఉండటం వలన చేదు రుచి వస్తుంది. కావున విత్తనపై పొరను తప్పనిసరిగా తొలగించాలి.

క్వినోవా విత్తనాలకు ఇప్పుడు ఇప్పుడే మనదేశంలో కూడా డిమాండ్ ఉంది. కావున ఈ పంటసాగులో కొన్ని మెళకువలు పాటించవలసిన అవసరం వుంది.

విత్తన సమయం:- సాధారణంగా క్వినోవా పంట పూత దశలో చల్లటి వాతావరణం ఉండాలి. కావున ఈ పంటను యాసంగిలో నీటి వసతి క్రింద అక్టోబరు మొదటి పక్షం నుండి నవంబర్ మొదటి పక్షం వరకు విత్తుకోవాలి. పంట పూత మఆరియు విత్తనం ఏర్పడే సమయంలో వర్షాలకు గురైతే దిగుబడి మరియు నాణ్యత గణనీయంగా తగ్గుతుంది.

నేలలు:- ఈ పంటను ఎర్రనేలలు, నీరు ఇంకే మరియు నీరు పోయే వసతి గల నల్లరేగడి నేలల్లో సాగు చేసుకోవచ్చు . చౌడు నేలలు ఈ పంట సాగుకు అనుకూలం కావు .

విత్తన మోతాదు:- ఎకరానికి 1 %--% 1.5 కిలోలు , విత్తేటప్పుడు విత్తనం మరియు సన్నని ఇసుక 1:3 నిష్పత్తిలో కలిపి విత్తుకోవాలి .

విత్తే పద్ధతి:- ఈ పంటను నేరుగా వెదజల్లె పద్దతిలో విత్తుకోవచ్చు లేదా నారుమడి తయారు చేసుకొని 21 %--% 25 రోజుల మొక్కలను నాటవచ్చు. వరుసల మధ్య 45 సె.మీ ,మొక్కల మధ్య 20 సె.మీ దూరం పాటించాలి .

ఎరువులు:- ఎకరానికి 50 కిలోల నత్రజని , 20 కిలోల భాస్వరం మరియు 20 కిలోల పొటాషియం ఇచ్చే ఎరువులను వెయ్యాలి. నత్రజని ఎరువు సగం మోతాదు విత్తేటప్పుడు ,మిగతా సగం 3540 రోజుల దశలో వెయ్యాలి.

నీటి యాజమాన్యం:- క్వినోవా సాగుకు 350 - 400 మి.మీ నీరు అవసరం అవుతుంది. కావున పంటకాలంలో నేలను బట్టి 4 -5 తడులు ఇవ్వాలి. పూత దశలో గింజ కట్టే దశలో నీటి ఎద్దడికి గురికాకుండా చూసుకోవాలి.

సస్య రక్షణ :- ఆకు తొలిచే పురుగు మరియు పూత దశలో రెల్ల రాల్చే పురుగు ఆశిస్తే మోనో క్రోటోఫాస్ 2.0 మీ.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. రసం పీల్చు పురుగులు ఆకులపైన, కాడల పైన ఉధృతి ఎక్కువైతే,డైమిదోమేట్ 2.0 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి.

పంట కోత %ఒ% నూర్పిడి:- ప్రాంతాన్ని బట్టి క్వినోవా రకాలు 80 %--% 120 రోజుల్లో కోతకు వస్తాయి. కోత సమయానికి మొక్కలు ఆకులు ఎండి పొలంలోనే రాలిపోతాయి.ఆ తర్వాత పంటను కోసి నూర్పిడి చేసుకొని గింజలు వేరు చేసుకోవాలి. విత్తనాల పై పొరను తొలగించుకోవడానికి ప్రత్యేక యంత్రాలు అందుబాటులో ఉన్నాయి. ఎకరానికి సుమారుగా 6 8 క్వింటాళ్ళ దిగుబడి నమోదు కాబడినది. మార్కెటింగ్ కొరకు వ్యాపారులను సంప్రదించి ఒప్పందం ఉన్నచో ఈ పంటసాగు లాభదాయకం.